17 వ

# సూర్య

కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా

గురువారం,4 జనవరి 2024



## 15వ డివిజన్‌లో జనసేన 'నాదెండ్ల మనోహర్‌గారి మాట కాకినాడలో ప్రతి నోట'



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ సిటిలో జనసేన పార్టీ కాకినాడ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ సూచనలతో నాదెండ్ల మనోహర్ గారి మాట కాకినాడలో ప్రతి నోట కార్యక్రమం బుధవారం రచ్చా ధనలక్ష్మి ఆధ్వర్యంలో 15వ డివిజన్ ఏటిమొగ ప్రాంతంలో గాంధీ విగ్రహం దగ్గర జరిగింది. ఈ సందర్భంగా జనసేన శ్రేణులు మాట్లాడుతూ జనసేన పార్టీ పి.ఏ.సి. చైర్మన్ నాదెండ్ల మనోహర్ బట్టబయలు చేస్తున్న ప్రభుత్వ అవినీతిలను తాము నాదెండ్లగారు మాట కాకినాడలో అందరినోట అనే నినాదంతో ప్రతిరోజూ చైతన్య యాత్రని చేస్తున్నామన్నారు. దేశంలోని మిగతా రాష్ట్రాలు అన్నీ రకరకాల అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు సాగుతూ ఉంటే, అదేంటో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాత్రం రివర్స్ గేర్లో పోటీపడుతోందని ప్రజలు ఆందోళన పడుతున్నార న్నారు. ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పాలనలో ఏది పట్టి చూసినా అవినీతే అనీ, ఇంతకు ముందు ప్రజా ప్రతినిధులు సైతం విస్తుపోతున్నారనీ ఇంతటి అవినీతి ని ఎపుడూ చూడలేదని అంటున్నారంటే అవినీతి ఏస్థాయిలో ఉందో ఒకసారి ఆలోచించాలన్నారు. ఈ అవినీతి అసమర్ద వై.సి.పి. ప్రభుత్వాన్ని పారదోలడా నికి ప్రభుత్వ వ్యతిరేక ఓటు విడకూడదన్న ఆలోచనతో జనసేన పార్టీ తెలుగుదేశం పార్టీలు ఉమ్మడిగా ఎన్నికలకు సమాయత్తమవుతున్నా యనీ అందుకు మీ మద్దతు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుమాడి రాజు, పాలెపు మణికంత, చెక్కా అజయ్ కుమార్, మల్లాడి రాజు పాల్గొన్నారు.

## వృద్ధాప్య ఫించనును దేశంలోనే అత్యధికంగా

# 3 వేలకు పెంచి ఇస్తున్నాం



- ప్రతి నెలా 2 వేల కోట్లు ఖర్చుతో 66.34 లక్షల మందికి ఫించన్లు
- చంద్రబాబు అవినీతిలో దత్తపుత్రుడు భాగస్వామి
- కాకినాడ బహిరంగ సభలో సీఎం జగన్

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** "ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పింఛనును 3 వేలకు పెంచాం. నూతన సంవత్సరం అంటే తేదీ మారడం కాదు పేదలు, వృద్దుల జీవితాలు మారాలి. పేదల జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలి. తమను తాము పోషించుకోలేని పరిస్థితి రాష్ట్రంలో ఎక్కడా ఉండరాదని దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వని విధంగా 66.34 లక్షల మందికి మంచి జరిగేలా పింఛన్లను అందిస్తున్నాం. అందుకుగాను దాదాపుగా నెలకు రూ.2 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. పండుగైనా,సెలవైనాఒకటోతేదీనేఅందిస్తున్నాం.నా సైన్యం వాలంటీర్లు. వారిద్వారానే సమయానికి పెన్షన్ పంపిణీ చేయగలుగుతున్నాం. అర్హత ఉంటే చాలు మీ కష్టం నా కష్టంగా భావించి ఈరోజు ప్రతి ఒక్కరికి తోడుగా అండగా నిలబడే కార్యక్రమం ఈరోజు మీబిడ్డపాలనలోనే జరుగుతుందని చెప్పడానికి గర్వపడుతున్నాను" అని సీఎం జగన్ 3వేల పింఛన్‌పెంపుపై కాకినాడలో నిర్వహించినబహిరంగసభలో పేర్కొన్నారు. ఈసందర్భంగాబుధవారం కాకినాడ ఆర్ఎంసి గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ కొత్త సంవత్సరం అంటే కేవలం క్యాలెండర్‌లో ఒక మార్పు మాత్రమే కాదని జీవితాల్లో మార్పు రావాలని సీఎం జగన్ అన్నారు. వారి ఆనందం కూడా మెరుగైన పరిస్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. పెద్ద వయసు ఉన్నవారు, విధి రాత వల్ల తమకు తాము పోషించుకోలేని పరిస్థితిలో అక్షరాల64 లక్షల 34 వేల మంది ఉన్నారని నేడు ఆ అభ్యాగులకు, వితంతువులకు మంచి చేస్తూ సామాజిక పెంఛన్‌ను అక్షరాల 3 వేలకు పెంచామని సీఎం తెలిపారు. నేడు మీ బిడ్డ ప్రభుత్వంలో 64.34 లక్షల మందికి పింఛన్ల కోసం చేస్తున్న ఖర్చు నెల నెల అక్షరాలు దాదాపుగా రూ.2 వేల కోట్లు అని సీఎం జగన్ అన్నారు. ప్రతి నెలా 1వ తారీఖున పండుగైనా, సెలవు, ఆదివారం అయినా సరే మీ జగనన్న సైన్యం, నా వాలంటీర్లు మాత్రం అవ్వాతాతల ముఖంలో చిరునవ్వులు చూసే రోజని అన్నారు. గ్రామాల్లో గ్రామ సచివాలయ వ్యవస్థ వచ్చిందని, కులం, మతం, ప్రాంతం,వర్గం చూడటం లేదని, అర్హత ఉంటే చాలు మీ కష్టం నా కష్టంగా భావించి ఈరోజు ప్రతి ఒక్కరికి తోడుగా అండగా నిలబడే కార్యక్రమంఈరోజుమీబిడ్డపాలనలోనే జరుగుతుందని సీఎం పేర్కొన్నారు గత ఐదేళ్ల చంద్రబాబు పాలనలో యావరేజ్ కింద పింఛన్ కేవలం 58 వేలు ఇస్తే మీబిడ్డ పాలనలోఅవ్వాతాతల చేతుల్లో ఈ నాలుగున్నరేళ్ల పాలనలో రూ.1.47 లక్షలు ఇచ్చామని తెలిపారు. వికలాంగులను లెక్కల్లో వేసుకుంటే వారికి రూ.1.82 లక్షలు ఇచ్చామని, గతానికి ఇప్పటికి మధ్య తేడా గమనించాలని సీఎం కోరారు. చంద్రబాబు అవినీతిపైవారిఅనుకూలమీడియాఏమీ రాయవని, చూపించవన్నారు. ఐదేళ్లు గతంలో సీఎంగా ఉన్న ఒకాయనకు ఒక దత్తపుత్రుడు ఉన్నాడని, ఆ ఇద్దరు కలిసి 2014లో ఎన్నికల ప్రణాళికలో వాళ్లు చెప్పిన మాట ప్రతి పేదవాడికి మూడు సెంట్ల స్థలం, అందులో ఇళ్లు కట్టిస్తామని వాగ్దానం చేశారని, చివరకు ఒక్క సెంట్ కూడా ఇవ్వలేదని సీఎం గుర్తు చేశారు. అడ్డగోలుగా దత్తతండ్రి



మోసం చేస్తే ఈ దత్తపుత్రుడు కనీసం ప్రశ్నించలేదన్నారు. ఈబీసీ నేస్తం ద్వారా రూ.1,252 కోట్లు నా నిరుపేద అక్కచెల్లెమ్మల ఖాతాల్లో జమ చేశానని, అగ్రిగోల్డ్ బాధితులకు రూ.905 కోట్లు ఇచ్చామని చెప్పారు. "జగనన్న తోడు ద్వారా రూ.2,955 కోట్లు, జగనన్న చేదోడు ద్వారా రూ.1,250 కోట్లు ఇచ్చాం. ఇలా చెప్పుకుంటూ పోతే లిస్ట్ చాలా ఉంటుందని, ప్రతిదీ కూడాగ్రామపంచాయతీలోలిస్టు పెడుతున్నామన్నారు. వాలంటీర్లు మీ ఇంటికి వచ్చి తోడుగా నిలబడుతున్నారని, నేరుగా డబ్బులు పంపిస్తున్న ప్రభుత్వం మీ బిడ్డ పాలనలోనే జరుగుతుందని తెలిపారు. ప్రతి విషయం కూడా ఆలోచన చేయాలి" అని సీఎం జగన్ సూచించారు.
చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అమ్మ ఒడి, రైతు భరోసా, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత పథకాలు లేనేలేవన్నారు. నేడు అమ్మ ఒడి స్కీమ్ ద్వారా ఈ ఐదేళ్లలో మీ బిడ్డ 44.49 లక్షల మంది అక్కచెల్లెమ్మలకు మేలు చేస్తూ రూ.26 వేల కోట్లు ఖాతాల్లోకి పంపించడం జరిగిందన్నారు. నేడు రైతు భరోసా స్కీమ్ ద్వారా ఇవాళ ప్రతి సంవత్సరం 53.52 లక్షల మంది రైతన్నలకు మీ బిడ్డ బటన్ నొక్కడం, నేరుగా రైతన్నల ఖాతాల్లోకి ప్రతి సంవత్సరం రూ.13,500 పడుతోంది. కేవలం ఈ ఒక్క రైతుభరోసా అన్న స్కీమ్ ద్వారా ఐదేళ్లలో 53.52 లక్షల మంది రైతన్నలకు పంపిన మొత్తం రూ.33,300 కోట్లు అన్నారు. వైయస్సార్ ఆసరా పథకం ద్వారా అక్షరాలా 78.94 లక్షల మంది పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మలకు 55 నెలల్లో ఈ ఒక్క స్కీమ్ ద్వారా నేరుగా మీ బిడ్డ బటన్ నొక్కి రూ.19,178 కోట్లు ఖాతాల్లోకి పంపించడం జరిగిందన్నారు. గతంలో చంద్రబాబు హయాంలో వైయస్సార్ చేయూత అనే స్కీమే లేదని, 45-60 సంవత్సరాల వయసులో ఉన్న అక్కచెల్లెమ్మలకు వారి బాగోగుల గురించి ఎప్పుడూ పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. వాళ్ల స్వావలంబన కోసం, వాళ్ల కాళ్లమీదు వాళ్లు నిలబడాలని...వరుసగా నాలుగు సంవత్సరాల పాటు తోడుగా ఉంటూ క్రమం తప్పకుండా ప్రతిసంవత్సరం రూ.18,750 ఇస్తూ రూ.75 వేలు చేతిలో పెట్టే గొప్ప కార్యక్రమానికి అడుగులు పడింది మీ బిడ్డ పరిపాలనలో మాత్రమే అన్నారు. ఈ ఒక్క స్కీమ్ ద్వారా 22.40 లక్షల మంది అక్కచెల్లెమ్మలకు నేరుగా బటన్ నొక్కి పంపిన సొమ్ము రూ.14,129 కోట్లు అని తెలిపారు. "వైయస్సార్ కాపు నేస్తం ద్వారా రూ.2,028 కోట్లు కాపు అక్కచెల్లెమ్మల కోసం అందించాం. వైయస్సార్ నేతన్న నేస్తం ద్వారా రూ.982 కోట్లు నేతన్నల కోసం అండగా నిలబడ్డాం. వైయస్సార్ వాహన మిత్ర ద్వారా రూ.1,302 కోట్లు జమ చేయడం ద్వారా నా డ్రైవర్ అన్నదమ్ములకు అండగా నిలిచాం. గతంలో 1050 రోగాలకు మాత్రమే పరిమితమైన ఆరోగ్యశ్రీని మారుస్తూ ఇవాళ 3250 రోగాలకు తీసుకుపోయి ప్రతి పేదవాడికి అండగా నిలబడ్డాం." అని వివరించారు.

"ఈ కార్యక్రమంలో ఇంతకముందు కొన్ని కార్యక్రమాలకు సంబంధించి ప్రారంభోత్సవాలు చేసాం. రూ.9.50 కోట్లతో డాక్టర్ వైఎస్సార్ స్కేటింగ్ రింక్ ప్రారంభోత్సవంతో పాటు, రూ.20 కోట్లతో నిర్మించిన శ్రీరాగిరెడ్డి వెంకట జయరామకుమార్ కళాక్షేత్రాన్ని ప్రారంభించాం. అదే విధంగా పెద్దలు, నేను గౌరవించే వ్యక్తుల్లో ఒకరైన ముత్తాగోపాలకృష్ణ గారి పేరుమీద రూ.65 కోట్లతో నిర్మించిన ఆర్‌వోబీని కూడా ప్రారంభించుకున్నాం. రూ.15 కోట్ల ఖర్చుతో ట్రామాకేర్ సెంటర్, క్యాథ్‌లాబ్, ఐసీయూను ప్రారంభిస్తున్నాం. వీటితో పాటు ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డి కాకినాడ మున్సిపాల్టీ పరిధిలో మంచినీటి కోసం రూ.47 కోట్లు మంజూరు చేయాలని వినతిపత్రం ఇచ్చాడు. అది కూడా మంజూరు చేస్తున్నాను. మీ అందరి ముఖంలో చిరునవ్వు ఇలానే ఉండాలని, దేవుడి చల్లని దీవెనలు, ఆశీస్సులు మీ పట్ల, ప్రభుత్వం పట్లచల్లగా ఎప్పుడూఉండాలనిమనసారా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నా"ననిసీఎంతన ప్రసంగం ముగించారు. కార్యక్రమంలో కాకినాడ జిల్లా ఇన్చార్జి మంత్రి, పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమలశాఖ మంత్రి డా.సీదిరిఅప్పలరాజు, రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పినిపే విస్వరూప్, రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, సమాచార పౌర సంబంధాలు,సినీమాటోగ్రఫీశాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, రోడ్డు భవనాలశాఖ మంత్రి దాడిశెట్టి రాజా, పంచాయితీరాజ్ మంత్రి బోడి ముత్యాలనాయుడు, పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డి, వంగాగీత, చింతా అనూరాధ, మార్గాని భరత్ రామ్, పిల్లి సుభాష్ చంద్రబోస్, జడ్పిచైర్మన్‌విప్పర్తి వేణుగోపాలరావు, జిల్లా కలెక్టర్ డాకృతికాశుక్లా,కాకినాడ సిటీశాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు, హౌసింగ్ బోర్డు చైర్మన్ దవులూరి దొరబాబు, కూడా చైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, పలువులు ఎమ్మెల్సీలు, ఎమ్మేల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.













## సాధారణ ఎన్నికల కోసం కౌంటింగ్ కేంద్రం, స్ట్రాంగ్ రూం పరిశీలిన

- ఎన్నికల కమిషన్‌కు నివేదిక అందజేస్తాం
- కలెక్టర్ / జిల్లా ఎన్నికల అధికారి కె.మాధవీలత



**రాజానగరం, మేజర్ న్యూస్ :** నన్నయ్య యూనివర్సిటీ లో రానున్న సాధారణ ఎన్నికల సందర్భంగా తూర్పు గోదావరి జిల్లా పరిధిలోని రాజమండ్రి పార్లమెంట్ నియోజకవర్గ, ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల కు చెందిన కౌంటింగ్ కేంద్రం, ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు (ఈవీఎం) భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌ను సంబంధిత అధికారులతో కలిసి ముందస్తుగా పరిశీలించడం జరిగిందనీ కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా కె.మాధవీలత పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి నన్నయ్య యూనివర్సిటీ సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ పి. జగదీష్ , ఇతర అధికారులతో కలిసి కేంద్రాన్ని పరిశీలించిన అనంతరం అధికారులతో అక్కడ చెయ్యవలసిన చేసిన ఏర్పాట్లపై కలెక్టర్ సూచనలు చేశారు. నియోజక వర్గాల గదుల కేటాయింపు, ఆయా నియోజక వర్గాల నుంచి వచ్చే ఈ వి ఎం లు, వివి ప్యాట్ లు భద్రపరిచే స్ట్రాంగ్ రూం అక్కడ నుంచి కౌంటింగ్ కేంద్రాలకు వెళ్లి రూట్ మ్యాప్, భద్రత తదితర అంశాలను దృష్టిలో పెట్టుకొనిమ్యాప్ ను పరిశీలించారు. కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మేరకు మూడు అంచెల భద్రత, తదితర అంశాలపై కూలంకుషంగా క్షేత్ర స్థాయి పరిశీలన చెయ్యడం జరిగింది. కలెక్టర్ వెంట సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ పి. జగదీష్, జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, ఆర్ ఎం సి కమిషనర్ కె. దినేష్ కుమార్, కొవ్వూరు సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ్, జిల్లా రెవెన్యూ అధికారి జీ. నరసింహులు, ఆర్డీవో ఏ. చైత్ర వర్షిణి , యూనివర్సిటీ సిబ్బంది, ఇతర నియోజక వర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, డి ఎస్పీ లు,సర్వేయర్లు, మండల స్థాయి అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## 18వ డివిజనులో జనసేన 'ప్రజా చైతన్య యాత్ర'



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ సిటిలో జనసేన పార్టీ కార్యాలయంలో పి.ఏ.సి. సభ్యులు మరియు కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో డివిజన్ నాయకురాలు చోడిపల్లి సత్యవతి ఆధ్వర్యంలో 18వ డివిజనులో జగన్నాధపురం చినమార్కెట్ ప్రాంతంలో బుధవారం ప్రజా చైతన్య యాత్ర నిర్వహించడం జరిగింది. ఈ ప్రజా చైతన్య యాత్రలో జనసేన పార్టీ శ్రేణులు స్థానిక ప్రజలను కలుస్తూ నేడు ప్రస్తుత ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలను వివరించారు. ప్రజలకు వివిధ పథకాలలో డబ్బులు వేస్తున్నామని చెపుతున్న ప్రభుత్వం రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకునే మార్గాలు వదిలేసి, వాటిని అప్పులు చేసి వాటికి అయ్యే వడ్డీలు అసలు కట్టడానికి తిరిగి ప్రజల మీదే పన్నులు రకరకాలుగా పెంచి కొత్తవి వేసి రక్తాన్ని పిండేస్తోందనీ దీనివల్ల ప్రయోజనం ఏంటని ప్రశ్నించారు, ఇలా చేసి రాష్ట్రంలోని పేదరికాన్ని ఎంతశాతం నిర్మూలించారో చెప్పగలరా అని సవాలు చేసారు. ఇదంతా చూస్తే ఒకజేబులోంచి డబ్బులు తీసి ఇంకో జేబులో పెట్టుకున్నట్టు ఉందన్నారు. ప్రజలలో ఇలాంటి చైతన్యం కోసమే తాము ఈ యాత్ర చేపట్టామనీ, సంఘటితం అయితే ఎవరన్నా దిగిరావాలిసిందే అన్నారు. రాబోయే ఎన్నికలలో జనసేన పార్టీ తెలుగుదేశం పార్టీల ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడేందుకు మీ మద్దతు ఇవ్వవలసినదిగా అభ్యర్ధించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, రమ్య, వందన, కృష్ణవేణి, శ్రావణి, గంగ, బండి సుజాత, సోనీ ఫ్లోరెన్స్, దీప్తి తదితరులు పాల్గొన్నారు.

## ఏడు నియోజక వర్గాల పరిధిలో మొబైల్ ప్రదర్శన వ్యాన్ (ఎమ్ డి వి) ప్రదర్శన

- ఈవిఎం, వివి ప్యాట్‌లపై అవగాహన
- రాజకీయ పార్టీలు ప్రజల్లో అవగాహన పెంచడంలో భాగస్వామ్యం కావాలి
- జిల్లా ఎన్నికల అధికారి కె.మాధవీలత



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** జిల్లాలోని ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కు వినియోగించేలా రాజకీయ పార్టీల పాత్ర వహించాలని, జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే నమూనా ఈవిఎం, వివిప్యాట్‌ల ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా కె.మాధవీలత పేర్కొన్నారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టర్ ఛాంబర్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ జిల్లాలో ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ-2024 ప్రక్రియ అత్యంత పారదర్శకంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ ఏడాది సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎప్పటి కప్పుడు ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఫారం 6, 7 , 8 లను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. పూర్తి స్థాయిలో పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం చేయనున్నట్లు తెలిపారు. ప్రతి బుధవారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు జరుగుతున్నాయని.. వారి సూచనలను పరిగణనలోకి తీసుకుని ఫిర్యాదులను పరిష్కరించడం జరిగిందన్నారు. ఓటరు నమోదు కార్యక్రమంలో ఇంకా ఎవరైనా అర్హులు ఓటు నమోదు చేసుకోకుండా ఉంటే వారి ద్వారా దరఖాస్తు చేసుకునేలా రాజకీయ పార్టీలు చొరవ చూపాలన్నారు. ఓటర్లలో మరింత అవగాహన పెంచేందుకు ఏడు నియోజక వర్గాల పరిధిలో మొబైల్ ప్రదర్శన వ్యాన్ (ఎమ్‌డివి) ద్వారా నమూనా ఈవిఎం, వివిప్యాట్ ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఏడు నియోజక వర్గాలలో ఎప్పుడు ఏ గ్రామానికి, వార్డు చేరుతుంది అనే షెడ్యూల్ రాజకీయ పార్టీలకి అందజేసినట్లు మాధవీలత పేర్కొన్నారు. రాజకీయ పార్టీలు కూడా స్థానిక క్యాడర్ కి ముందస్తు సమాచారం అందచేసి ఈ ప్రచారాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఓటు హక్కు కలిగి ఉండడం, తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవడం సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో జిల్లాలో ఓటింగ్ శాతం పెరిగేలా చూడాలని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జీ. నరసింహులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ - నలబాటి రమేష్ (శ్యామ్) , వైయస్ఆర్ సీపీ -కె.రాజశేఖర్, బిజెపి - పి. వెంకట లక్ష్మీ, ఆప్ పార్టీ వై. శ్రీనివాస రావు, సిపిఎం ఎస్ఎస్‌మూర్తి, ఎన్నికల సిబ్బంది గిరీష్ , తులసిలు ఉన్నారు.

## రానున్న ఎన్నికల్లో అత్యధిక స్థానాలు టీడీపీ, జనసేనకే

- అనపర్తి మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి



**పెదపూడి, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రజల సంపూర్ణ మద్దతూ టీడీపీ, జనసేన పార్టీలకే ఉన్నాయని, మరో నాలుగు నెలల్లో రానున్నది టీడీపీ, జనసేన కూటమి ఉమ్మడి ప్రభుత్వమని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, అనపర్తి మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం పెదపూడి మండలం జి.మామిడాడలో బాబుష్యూరిటీ, భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నల్లమిల్లి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు టీడీపీ, జనసేన వైపు మద్దతుగా నిలుస్తున్నారన్నారు. వైకాపా ప్రభుత్వ నిరంకుశ పాలనతో విసుకుచెంది ఉన్నారన్నారు. గ్రామీణ స్థాయిలో దోపిడీలు, హత్యలు, అరాచకాలుపెరిగాయన్నారు. దానికినిదర్శనం జి.మామిడాడనే చెప్పవచ్చన్నారు. గ్రామంలో ఆటవిక పరిపాలన, అవినీతి, గూండా పరిపాలనకునిదర్శనంగామారిందన్నారు. గ్రామంలో భూ కబ్జాలు, హత్యలు అన్ని రకాలుగా చేస్తే రాజ్యాంగేతర శక్తులుగా కొంత మంది వ్యవహరిస్తున్నారన్నారు. అక్కర్లేని సమస్యలు సృష్టించిప్రజలనుభయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. వారుచేసే ఆకృత్యాలను ప్రశ్నిస్తే గ్రామాల్లో తిరగనివ్వమని బెదిరిస్తున్నారని రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. గ్రామంలో తెదేపా హయాంలో రూ. 5 కోట్లతో రంగరాయ వైద్య కశాలకు అనుబందంగా ఉన్న సామాజిక ఆసుపత్రిని అభివృద్ధి చేస్తే ప్రస్తుతం కుక్కకాటుకు మందు లేని పరిస్థితిలో ఉందన్నారు. శునకాలు గ్రామంలో దాడులు చేస్తే పక్కగ్రామంలోని ఆసుపత్రులకు వెళ్లే పరిస్థితి ఉందన్నారు. మెయిన్రోడ్డు అభివృద్ధికి రూ.40లక్షలు నిధులు మంజూరు చేసి అభివృద్ధిచేయలేని పరిస్థితిలో ఎమ్మెల్యే ఉన్నారన్నారు. గ్రామాభివృద్ధికి తెదేపా హయాంలో చేపట్టిన పనులకు, ప్రస్తుతం మీరు చేసిన అభివృద్ధి పనులకు బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. ఇంటింటికి తిరిగి వచ్చే ఎన్నికల్లో తెదేపాకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు తమలంపూడి శివరామారెడ్డి, తెదేపా నేతలు జుత్తుక సూరిబాబు, జుత్తుక సూర్యకుమారి, గోపీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందన్నారు ప్రముఖ రేడియాలజిస్ట్ సత్య స్కాన్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కాదా వెంకటరమణ. సత్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కాకినాడలోని భానుగుడి సెంటర్‌లో బుధవారం భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే193వ జయంతి వేడుక జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా బాలికల పాఠశాల ప్రారంభించిన తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.తేజశ్రీ, ఎం.అనంత లక్ష్మి, బి.డి.సత్యవేణి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 10వ తేదిన జిల్లాలో చంద్రబాబు "రా కదలిరా" కార్యక్రమం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు తలపెట్టిన ప్రజల కోసం రాష్ట్ర ప్రగతి కోసం తలపెట్టిన 'రా కదలిరా' కార్యక్రమం కాకినాడ పార్లమెంటు నియోజకవర్గం తునిలో జనవరి 10, తేదీ న భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ సభలో చంద్రబాబు జగన్మోహన్ రెడ్డి వల్ల రాష్ట్రం ఏ విధంగా నష్ట పోయిందో, వ్యవస్థలు ఎలా నిర్వీర్యం చేశారో వివరించి దగాపడ్డ ప్రజల్లో మనోధైర్యాన్ని కల్పించే దిశగా ఈ సభ నిర్వహించనున్నారు. ఈ సభ ఏర్పాట్లలో భాగంగా బుధవారం కాకినాడ పార్లమెంటు అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో తుని జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న లే అవుట్‌ను మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు,ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ,రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి యనమల కృష్ణుడు తదితరులతో పరిశీలించారు.

# ఏజెన్సీలో సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లు గుర్తించాలి

**రంపచోడవరం,మేజర్‌న్యూస్:**రంపచోడవరంఎస్టీఅసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి సమస్యాత్మకమైన పోలింగ్ స్టేషన్లను గుర్తించి నివేదికలు సమర్పించాలని రంపచోడవరం ఐ.టి.డి.ఎ. ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే ఆదేశించారు. రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయం నుండి ఏజెన్సీలో అన్ని మండలాల తాహసిల్దార్లు, మండల విద్యాశాఖ అధికారులతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లు గుర్తించడం, సెక్టార్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేయడం, కొండరెడ్డి కులస్తులకు నివాస గృహాలు ఏర్పాటు చేయడం, తెల్లరేషన్ కార్డు లబ్ధిదారులకు సకాలంలో రేషన్ సరఫరా తదితర అంశాలపై రంపచోడవరం ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే, రంపచోడవరం సబ్‌కలెక్టర్‌యస్.ప్రశాంత్ కుమార్‌తో కలిసి మాట్లాడారు. రంపచోడవరం ఐ.టి.డి.ఎ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే మాట్లాడుతూ రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 399 పోలింగ్‌స్టేషన్లలో సమస్యాత్మక మైన వాటిని గుర్తించి, అదేవిధంగా ఓటరు కార్డుకు సంబంధించిన ఫారం6,7,8 పెండింగ్‌లో ఉన్న సమస్యల్ని వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. అని మండలాలలో సెక్టార్ అధికారులతో సమావేశాలు ఎప్పటికప్పుడుఏర్పాటు చేసుకోవాలన్నారు. అన్ని మండలాల్లో తెల్లరేషన్ కార్డు లబ్ధిదారులకు రేషన్‌పంపిణీలోఎవరైనా అలసత్వంవహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అన్నీ



మండలాల పరిధిలో నిరుపేద కొండరెడ్డి కులస్తులను(పి.వి.టి.జి) లకు సర్వే ద్వారా గుర్తించి 'ప్రధానమంత్రి – జంజాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్' పథకం ద్వారా నిరుపేద కొండరెడ్డి లబ్దిదారులను గుర్తించి ఒక్కొక్క ఇంటికి రూ.2,39,000లు వ్యయంతో గృహాలు ఏర్పాటు చేసుకొనుటకు సహాయం అందుతుందని తెలిపారు. అదేవిధంగా మరుగుదొడ్డి ఏర్పాటు చేసుకొనుటకు రూ.12,000లు,లబ్దిదారుడు గృహం ఏర్పాటు చేసుకునేందుకు ఉపాధి హామీ పథకం ద్వారా 90 రోజులకు రూ. 27,000లు మొత్తం రూ. 2,39,000లు వ్యయంతో ఈ పథకం ద్వారా నిరుపేద కొండరెడ్డి కులస్థులైన వారికి పక్కాగృహాలు నిర్మించుకునే విధంగా గృహ నిర్మాణ సంస్థ ద్వారా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ పథకానికి ఆవాస్ ప్లస్ యాప్ ద్వారా సర్వే చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. కొండరెడ్డి కులస్తులు ఉన్న గ్రామాలకు ఇండ్లు, రోడ్లు,కరెంటు,అంగన్వాడీ భవనాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. గృహాలు లేని కొండరెడ్డి కులస్తులను సర్వే చేయుటకు హౌసింగ్ సిబ్బందితో పాటు సచివాలయ సిబ్బంది సర్వే చేసి జనవరి 5 నాటికి సర్వే పూర్తిచేసి నివేదికలు సమర్పించాలని సూచించారు. అదేవిధంగా జనవరి 15న భారత ప్రధాన మంత్రి ఈ పథకానికి ప్రారంభోత్సవం చేస్తారని ఆయన తెలిపారు. ఈ పథకానికి ఆధార్ కార్డ్, ఉపాది హామీ పథకం జాబ్ కార్డ్, బ్యాంకు ఎకౌంటు తప్పనిసరిగా ఉండాలని ఆయన తెలిపారు.రంపచోడవరం సబ్ కలెక్టర్ యస్. ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు ప్రకారం ప్రతీమండలంపరిధిలో తెల్లరేషన్‌కార్డు లబ్ధిదారులకు జిసిసి స్టాక్ పాయింట్ల నుండి వాహనాలు ద్వారా రేషన్ సప్లై చేసే బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని ఆయన అన్నారు. వచ్చే సార్వత్రికఎన్నికలకుసంబంధించిసెక్టార్అధికారులు,పోలీస్ అధికారులు, తాహసిల్దార్లు ఎప్పటికప్పుడు పోలింగ్ బూత్ స్థాయి అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసుకొని సమస్యలు ఉంటే పరిష్కరించుకునే విధంగాకృషి చేయాలన్నారు.ఈసమావేశంలోతాహసిల్దార్లు పి.వి.వి.జె. కుమార్, కె.శ్రీనివాసరావు, మండల విద్యాశాఖాధికారి ఎం.వి.వి. సత్యనారాయణ, అన్ని మండలాల తాహసిల్దార్లు, మండల విద్యాశాఖాధికార్లు, సెక్టార్ అధికారులు పాల్గొన్నారు.

## 'రేటినోపతి మేట్యూరిటీ' పై అవగాహన సదస్సు



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో బుధవారం 'రేటినోపతి మేట్యూరిటీ'పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రీయ బాలల స్వస్థ కార్యక్రమం ద్వారా రేటినోపతి మేట్యూరిటీ అనే దానిపై పుష్పగిరి కంటి హాస్పిటల్ విజయనగరం వారు అవగాహనా సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంపచోడవరం పరిసర ప్రాంతాల్లో పనిచేసే19పబ్లిక్ హెల్త్‌సెంటర్లు,రెండు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఒక ఏరియా హాస్పిటల్ డాక్టర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.రంపచోడవరంఏరియాఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.లక్ష్మి ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో హాస్పిటల్ కంటి డాక్టర్ సి.కల్పన, తెక్ మేనేజర్ సతీష్, సిబ్బంది పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్‌లు సబ్ కలెక్టర్ పరిశీలన

**రంపచోడవరం,మేజర్‌న్యూస్:** రానున్న అసెంబ్లీ ఎన్నికలకు సన్నద్ధం చేయడం కోసం రంపచోడవరం ఎస్టీ అసెంబ్లీ నియోజకవర్గంలో పోలింగ్ బూతులలో సౌకర్యాలు ఏవిధంగా ఉన్నది రంపచోడవరం సబ్ కలెక్టర్ యస్. ప్రశాంత్ కుమార్ బుధవారం పరిశీలించారు. రంపచోడవరం మండలంలోని కొన్ని పోలింగ్ స్టేషన్లను సబ్ కలెక్టర్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా రంపచోడవరం సబ్ కలెక్టర్ యస్. ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ స్టేషన్లో వివిధరకాలైన ఏర్పాట్లు ఏ విధంగా ఉన్నవి, అదేవిధంగా ప్రతీ పోలింగ్ స్టేషన్ పరిధి బూత్ స్థాయి అధికారులుఏపనులు చేస్తున్నారో పరిశీలించడం జరిగిందని ఆయన తెలిపారు. అదేవిధంగా రంపచోడవరం మండలంలోని లంకపాకలు, కొయ్యలగూడెం పోలింగ్ స్టేషన్లనుసబ్ కలెక్టర్ పరిశీలించడం జరిగింది. సబ్ కలెక్టర్ వెంట డిప్యూటీ తహసిల్దార్ ఎన్.వి.వి. సత్యనారాయణ,సీనియర్ అసిస్టెంట్‌టి.లక్ష్మణ్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి పార్టీలో భారీ చేరికలు..

- టిడిపి తీర్థం పుచ్చుకున్న 50 మంది
- భారీ ఊరేగింపుతో తీన్మార్ డ్యాన్స్‌లతో
- అంగరంగ వైభవంగా టిడిపి నూతన చేరికలు



**గోకవరం, మేజర్ న్యూస్ :** టిడిపి పార్టీ మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో టిడిపి పార్టీలోకి పలువురు చేరారు. బుధవారం సూర్య ఫంక్షన్ హాల్ ఏర్పాటుచేసిన సభలో గ్రామ పెద్ద దాసరి తమ్మన్న దొరతో మనవడు దాసరితరుణ్ తమ బృందం సుమారుగా 50 మంది టిడిపి కండువాలు వేసుకున్నారు. తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వారికి సాధనంగా పార్టీలోకి ఆహ్వానించారు. పంచాయతీ కార్యాలయం వద్ద నుండి భారీగా బైక్ ర్యాలీతో తీన్మార్ డాన్స్ లతో జై తెలుగుదేశం అంటూ.. నినాదాలు చేస్తూ.. సూర్య ఫంక్షన్ హాల్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ.. జగన్ మామ ఉంటే అభివృద్ధి ఉండదని, అరాచక పాలనే కొనసాగుతుందని. రానున్న రోజుల్లో గెలిచేది తెలుగుదేశం పార్టీనే అని జ్యోతుల నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## గోకవరంలో అయోధ్య అక్షింతలు పంపిణీ..

**గోకవరం, మేజర్ న్యూస్ :** అయోధ్య రామ మందిరంలో ఈనెల 22వ తేదీన రాముని విగ్ర ప్రతిష్టాపన సందర్భంగా భక్తులందరికీ గోకవరంలో సన్యాసిరావు అయోధ్య అక్షింతలను ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని 22వ తేదీ వరకు అయోధ్య రాముని అక్షింతలు గోకవరం మండలంలో అన్ని గ్రామాలలో భక్తులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

## అధికారంలోకి రాగానే ఇస్తానన్న 3వేలు పించను దిగిపోయే ముందు ఇచ్చి

## పించనుదారులను మోసం చేసిన జగన్ రెడ్డి




- జగన్ రెడ్డి కాకినాడ పర్యటనతో స్మార్ట్ సిటీ నిధులు రెండు కోట్ల రూపాయలు వృధా
- కొండబాబు


**కాకినాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసినట్టుగానే జగన్ రెడ్డి పింఛనుదారులను కూడా మోసం చేశాడని, అధికారంలోకి వచ్చిన వెంటనే మూడు వేల రూపాయల పెన్షన్ ఇస్తానని చెప్పి సంవత్సరానికి 250 పెంచుతూ ఎన్నికలను దగ్గర చేసుకుని పెన్షన్ 3000 ఇచ్చి వృద్ధులను, వితంతువులను, వికలాంగులను మోసం చేశాడని కాకినాడ సిటీ తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే వనమడి కొండబాబు కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో దుయ్యబట్టారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పెన్షన్ 3000 ఇస్తానంటే ప్రజలు నమ్మి ఓట్లేసారని, తీరా నాలుగున్నర ఏళ్ల తరువాత మూడు నెలల ముందుగా పెన్షన్లను 3000 చేసి మరోసారి ప్రజలను మోసం చేశాడని కొండబాబు ఆరోపించారు. జగన్ ఇస్తానన్న 3 వేల రూపాయల పెన్షన్ దఫా దఫాలుగా పెంచుతూ వెయ్యి రూపాయలు పెంచడానికి నాలుగున్నరేళ్ల కాలం పట్టిందని, వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి నేటి వరకు పెన్షన్ లబ్దిదారులు ఒక్కరికి 18 వేల రూపాయలు జగన్మోహన్ రెడ్డి బకాయి పడ్డాడని, దీనిని రాష్ట్ర ప్రజలు గమనించాలని ఆయన సూచించారు. కాకినాడ అభివృద్ధిపై ఏదైనా ప్రకటన చేస్తారని ఆశించిన జనాలకు నిరాశ మిగిలిందని, కేవలం పెన్షన్ పెంచుతున్నాము అన్న మాట చెప్పడానికి కాకినాడ స్మార్ట్ సిటీ నిధులతో రెండు కోట్ల రూపాయలను ఖర్చు చేయడం ఎంతవరకు సమంజసమని కొండబాబు ప్రశ్నించారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో నిధులు మంజూరు చేసి నిర్మించిన వాటికి పేర్లు మార్చి రంగులు వేసుకుని ప్రారంభించడం తప్ప వైసిపి ప్రభుత్వం నిర్మించినవి ఏమి లేవని, గత తెలుగుదేశం ప్రభుత్వం చంద్రబాబు అమలు చేసిన సంక్షేమ పథకాల్లో 120 పథకాలను జగన్ రెడ్డి ప్రభుత్వం రద్దు చేసిందని, ఎటువంటి అభివృద్ధి ప్రకటన చేయకుండా సాగిన ముఖ్యమంత్రి పర్యటన ఫలితం శూన్యమని, చంద్రబాబును, పవన్ కళ్యాణ్ ను విమర్శించడానికి జగన్ రెడ్డి తాడేపల్లి నుండి కాకినాడకు వచ్చినట్టుందని కొండబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, గదుల సాయిబాబా, ఒమ్మి బాలాజీ, బంగారు సత్యనారాయణ, గుజ్జు బాబు, మూగు రాజు తదితరులు పాల్గొన్నారు.


## ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడించిన అంగన్వాడి కార్యకర్తలు



**చింతూరు, మేజర్ న్యూస్ :** గత ఇరవై రెండు రోజులుగా అంగన్వాడీ కార్యకర్తలు రాష్ట్ర పిలుపులో భాగంగా చేపట్టిన నిరసన దీక్ష కార్యక్రమాలు బుధవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయాన్ని ముట్టడించి నిరసన వ్యక్తం చేశారు. ఎటపాక కూనవరం వీఆర్పురం చింతూరు నాలుగు మండలాలకు చెందిన సుమారు 300 మంది అంగన్వాడీ కార్యకర్తలు ప్రదర్శనగా వెళ్లి నినాదాలు చేస్తూ న్యాయమైన తమ డిమాండ్లను నెరవేర్చాలని 22 రోజులుగా చేపట్టిన ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొన్న అంగన్వాడి కార్యకర్తల ఆందోళనకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోగా జనవరి ఐదో తేదీలోగా విధుల్లో చేరకపోతే తొలగిస్తామని బెదిరింపు చర్యలకు పాల్పడడం అన్యాయమని, ఇంతకాలం తమతో చాకిరీ చేయించుకొని న్యాయపరమైన హక్కులను కోరితే విధుల్లో నుంచి తొలగించడం దారుణమని రాష్ట్ర ప్రభుత్వ చర్యపై అంగన్వాడీ కార్యకర్తలు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం బెదిరింపులకు లొంగేది లేదని తాడోపేడో తేల్చుకుంటామని రాబోయే ఎన్నికల్లో తమ సత్తా ఏంటో ప్రభుత్వానికి చూపిస్తామని శపథం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు నాయకులు పోనెంసత్యనారాయణ. కొమరం పెంటయ్య. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎర్రం శెట్టి శ్రీనివాసరావు, సిపిఎం మండల కార్యదర్శి పీసం సురేష్ మాట్లాడుతూ అంగన్వాడీల వేతనం రూ.26,000 ప్రధాన డిమాండ్‌గా కోరడమైనది. ఉద్యోగ భద్రత భీమా సౌకర్యం, ప్రభుత్వ ఉద్యోగుల వలె అన్ని రకాల సౌకర్యాలు కల్పించే ఇలా చేస్తున్న న్యాయమైన ఆందోళనను అణగదొక్కేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధికారులను ఉసిగొల్పుతోందని వాటికి భయపడే ప్రసక్తే లేదని అన్నారు. అదేవిధంగా అనంతరం శానిటేషన్ వర్కర్స్ సరైన రక్షణ పరికరాలు ఇవ్వడం లేదని ఐదు నెలలుగా వారికి వేతనాలు చెల్లించకుండా తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్న ప్రభుత్వంపై మండిపడ్డారు. అనంతరం డిమాండ్‌తో కూడిన వినతి పత్రాన్ని ఐటిడిఏ ఏవోకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు జయ, చిట్టెమ్మ, కిట్టమ్మ, నూకరత్నం, వెంకటరమణ, సత్యవతి, కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యం - గోడపత్రికల ఆవిష్కరణ





**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ సిటీ జనసేన పార్టీ కార్యాలయంలో పి.ఏ.సి. సభ్యులు మరియు కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ బుధవారం పత్రికావిలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గతకొన్ని రోజులుగా తాను ప్రత్యక్షంగా కలిసిన వివిధ వర్గాల కుటుంబాల ఆవేదనలని అర్ధం చేసుకుని వాటి పరిష్కార పోరాటానికి సమాయుత్తమవుతూ వాటిపై గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ముత్తా శశిధర్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ గత పర్యటనలో మూడురోజులు కాకినాడ సిటిలో బసచేసినప్పుడు ఆయన కొన్ని విషయాలు చెప్పడం జరిగింది దానికి అనుగుణంగా తాము ప్రయత్నాలు చేస్తామన్నారు. సమాజం అంటే అన్ని కులాల సమూహం అనీ, సమాజంలో ఉన్న రకరకాల సామాజిక వర్గాలకి చేయూత ఇవ్వాలిసిన బాధ్యత రాజకీయ పార్టీలపై ఉంటుందనీ కానీ కొన్ని కులాలకే ఇది జరుగుతొందనీ, అందరికీ అందచేయాలనీ ఆ పెద్దలని కలవమని ఆదేశాలు ఇచ్చారనీ దానిప్రకారమే కాకినాడలో అన్ని కులవృత్తుల వారినీ కలవడం జరిగిందన్నారు. కుమ్మరి, రజక, విశ్వకర్మ, మేదరి, బ్రాహ్మణ మొదలగు అన్ని కులవృత్తుల వారినీ కలవడం జరిగిందన్నారు. ఆనాడు జగన్మోహన్ రెడ్డి ఈ కులవృత్తుల వారందరికీ పించను మూడువేలు చేస్తా అని చెప్పి అధికారంలోకి వచ్చి ఇప్పటివరకూ ఏమి చేసారని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాల తొమ్మిది నెలలూ గడిపేసి మూడునెలలలో కుర్చీ దిగిపోయేముందు కేవలం వృద్ధులకి మాత్రమే ఇస్తూ గొప్పలు చెపుతున్న ఈ ముఖ్యమంత్రి మిగిలిన వర్గాల పించనులను ఎందుకు వీటితోపాటూ పెంచలేదో చెప్పాలని డిమాండ్ చేసారు. పైగా ఈరోజు కాకినాడ సభలో మాట్లాడుతూ ఈరాబోయే 60 రోజులలో బొలుడన్ని మాయమాటలు చెపుతారు, మోసపూరిత వాగ్దానాలు చెపుతారని అన్నారనీ, ఇంతకన్నా హాస్యాస్పదం మోరోటిలేదన్నారు. పైగా మా నాయకులు పవన్ కళ్యాణ్ ప్రధానమంత్రికి జగనన్న కోలనీల వ్యయంలో అవినీతి జరిగింది, దీనిపై కేంద్ర దర్యాప్తు సంస్థతో దర్యాప్తు కోసం లేఖ రాస్తే ఈముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు ఎందుకు తడుముకుంటున్నారో చెప్పాలని ప్రశ్నించారు. కాకినాడలో కూడా తాము సి.ఐ.డి. కి దర్యాప్తు చేయాలని లేఖని ఇస్తామన్నారు. మా నాయకుడిని దత్తపుత్రుడు దత్తపుత్రుడు అని ఆడిపోసుకుంటున్నారనీ, తమ నాయకుడుని ఈ కాకినాడలోనే రెల్లికులస్తులు దత్తతతీసుకున్నారనీ, అప్పటినుండీ పేద వెనుకబడిన రెల్లికులానికి దత్తపుత్రుడు అనీ, ఇప్పుడు రజక, విశ్వబ్రాహ్మణ, కుమ్మరి కులాలు కూడా పవన్ కళ్యాణ్‌ని దత్తత తీసుకోవాలనుకుంటున్నాయన్నారు. 30 వేలమంది కౌలు రైతులను దత్తత ఈయన తీసుకున్నారనీ, దత్తత అన్నది ఒకమనిషిని సొంతం చేసుకునేది అని, అంత గొప్ప పదాన్ని దిగజార్చి మాట్లాడుతున్నారన్నారు. ఈ సమావేశంలో నగర ఉపాధ్యకులు అడబాల సత్యన్నారాయణతోపాటు కుమ్మరి నాయకులు దాలిపర్తి వి.వి కుమారు, రజక నాయకులు నరం మణికంఠ, విశ్వబ్రాహ్మణ నాయకులు ఎం.బద్రి పాల్గొన్నారు.

## ఇంటింటికి బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ



**అంబాజీపేట,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని వాకలగరువు గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు బూత్ కన్వీనర్ చప్పిడి శ్రీను ఆధ్వర్యంలో జరిగింది. వాకలగరువు 128 129 బూత్ లలో ఇంటింటికి తిరిగి బాండ్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో 25 యూనిట్ ఇంచార్జ్ కేత అర్జునుడు, టిడిపి సీనియర్ నాయకులు క్రాప నాగభూషణం ఏడిది నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఎపి ఎన్జీవో అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఎపి ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు గుద్దటి రామ్‌మోహన్‌రావు, పేపకాయల వెంకటకృష్ణ మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ మరియు ఎంప్లాయిస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ ఛైర్ పర్సన్ డా. కృత్తికా శుక్లాను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎపి ఎన్జీవో ఆసోసియేషన్ –2024 క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరణ జరిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ 2024 నూతన సంత్సరం ఉద్యోగులకు మరియు పెన్షనర్లు కు రావలసిన పెండింగ్ బిల్లులు అన్నీ ఈ జనవరి నెలలో క్లియర్ చేయాలని, కొత్త సంవత్సరంలో అందరికీ శుభాలు కలుగాలని కోరుకున్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సహాధ్యక్షులు మట్టపర్తి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు పాలపర్తి మూర్తి, సరెళ్ల చంద్రరావు, మహిళా విభాగం అధ్యక్షురాలు సుజాత, సిటీ యూనిట్ కార్యవర్గ సభ్యులు షేక్ అజీజ్, ఎ.సత్తిరాజు, నరేష్, శ్రీరాములు, శివయ్య మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.


## 45వ డివిజన్‌లో జనసేన 'భవన నిర్మాణ కార్మికుల భవిష్యత్తుకు హామీ' యాత్ర



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ సిటిలో జనసేన పార్టీ కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో భవన నిర్మాణ కార్మికుల భవిష్యత్తుకు హామీ యాత్రా కార్యక్రమం బుధవారం అగ్రహారం సతీష్ ఆధ్వర్యంలో 45 వ డివిజన్ కొండయ్యపాలెంలో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ శ్రేణులు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల జీవితాల్లో చీకట్లు అలుముకున్నాయన్నారు. అసలు నిర్మాణరంగం అంటే దానిలో అనేక రకాల విభాగాలతో పేద కార్మికులకు ఒక కర్మాగారంలాంటిదనీ అలాంటి రంగాన్ని ఈ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపట్టి అతలాకుతలం చేసాడనీ, ఈ దెబ్బకి ఆరంగంపై ఆధారపడిన కార్మికులు రోడ్డున పడి ఆత్మాభిమానాన్ని చంపుకోలేక ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. పైగా సిగ్గులేకుండా ఉచిత ఇసుక వల్ల ప్రభుత్వానికి వందల కోట్ల నష్టం వాటిల్లిందని ఆనాటి ప్రభుత్వ అధినేతపై కేసులు పెట్టడం చూస్తుంటే జగన్మోహన్ రెడ్డికి ప్రభుత్వపాలన అంటే తెలియదని ప్రజలకి అర్ధమైందన్నారు. ప్యాలెస్ జీవితానికి అలవాటు పడిన వాళ్ళకి పేద ప్రజల కష్టాలు ఎలా కనపడతాయి, అర్థమవుతాయని విమర్శించారు. తమ జనసేన తెలుగుదేశం పార్టీల ఉమ్మడి పాలనలో భవన నిర్మాణ కార్మికుల కష్టాలు తొలగేలా చర్యలు ఉంటాయని తెలిపుతూ తమకి మద్దతు ఇవ్వవలసినదిగా అర్ధించారు. ఈ కార్యక్రమంలో సతీష్, నగేష్, దుర్గా, వాసు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ కార్యాలయం ముట్టడించిన అంగన్వాడీలు

- నిరసన ప్రదర్శనలతో ఆందోళన ఉధృతం




**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** సమస్యల పరిష్కారానికై అంగన్వాడీలు చేస్తున్న ఆందోళన ఉధృతం చేశారు. రంపచోడవరం సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని బుధవారం ముట్టడించారు. రంపచోడవరం–దేవీపట్నం ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టారు. దీంతో దేవీపట్నం రహదారి మీదుగా వెళ్లే వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ప్రభుత్వ ఆసుపత్రికి రాకపోకలు సాగించే ప్రజలు ఇబ్బందులు పడ్డారు. అంగన్వాడీ ఆందోళన ఉధృతం చేయడంతో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. కాగా అంగన్వాడీలు తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని చేపట్టిన నిరసన దీక్షలు 23వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా స్థానికంగా ఏర్పాటు చేసిన దీక్షా శిబిరం నుండి అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్లు, మినీ అంగన్వాడీ వర్కర్స్ సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ యూనియన్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి తెలంగాణ కన్నా ఆంధ్రప్రదేశ్ లో అంగన్వాడీలకు జీతాలు ఎక్కువ ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం తమ కనీస వేతనం రూ. 26,000 చెల్లించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మెనూ చార్జీలు పెంపుదల చేయాలని, ప్రీస్కూల్ విద్యార్థులకు యూనిఫామ్, అమ్మఒడి వర్తింప చేయాలని, అలాగే అంగన్వాడీలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో యూనియన్ నాయకులు, అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్, మినీ అంగన్వాడీలు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బందిపై దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండలం ఆత్రేయపురంలో విధి నిర్వహణలో ఉన్న సచివాలయ సిబ్బందిపై దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని మండల సచివాలయ సిబ్బంది, కార్యదర్శులు కలిసి ఎంపీడీవో నాతి బుజ్జి, తాసిల్దార్ డి.వి.ఎస్. అనిల్ కుమార్, ఎస్సై బి.వై. కిరణ్ కుమార్‌లకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ దాడి చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా న్యాయం చేయవలసినదిగా సంబందిత అధికారులను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఓపిఆర్డి శ్రీనివాస్, కార్యదర్శులు, అధిక సంఖ్యలో గ్రామ పంచాయితీ సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన భవన నిర్మాణానికి రూ.10 లక్షలు విరాళం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమలగా విరాజిల్లుతున్న వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి ఆలయం వద్ద నిర్మిస్తున్న అన్నదాన భవన నిర్మాణానికి వేంకటేశ్వర వాసవి నిత్య అన్నదాన ట్రస్ట్ వాడపల్లి వారి తరుపున చైర్మన్ శిఘాకొళపు శివరామ సుబ్రహ్మణ్యం రూ.10 లక్షలు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివారి చరిత్ర గురించి వివరించి స్వామి దర్శనం చేయించారు. చైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు, ఈవో ముదునూరు సత్యనారాయణరాజు, కమిటీ సభ్యులు, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

# జగన్ భవిష్తత్తును నిర్ణయించేది అంగన్వాడీలే

– డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మె విరమించే ప్రసక్తే లేదు





కాకినాడ, మేజర్ న్యూస్ : అంగన్వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మె 23వ రోజు వేలాదిమంది అంగన్వాడీలు కాకినాడ కలెక్టరేట్ వద్ద బైటాయించి నిరసన తెలియజేశారు. 5వ తేది విధులకు హాజరుకావాలన్న కలెక్టర్ ఉత్తర్యులను దగ్ధం చేశారు. మాట తప్పిన జగన్‌అంటూ పెద్దయెత్తున నినాదాలు చేశారు. విద్యుత్ చార్జీల పెరుగుదలపై, నిత్యవసరాల ధరల పెరుగుదలపై వేసిన సెటైరికల్ స్కిట్స్, పాటలు ఆకట్టుకున్నాయి. సావిత్రిభాయి పూలే 193వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పులమలవేసి నివాళులు అర్పించిన అనంతరం ఎపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జి.బేబిరాణి, సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషాబాబ్జి మాట్లాడుతూ ఇప్పటివరకు జరిగిన ఐదు దపాల చర్చల సందర్భంగా గ్రూప్ ఆఫ్ మినిస్ట్రర్స్ ఆర్థికపరమైన అంశాలను పక్కనపెట్టి, సర్వీసుకి సంబంధించి చర్యలు మాత్రమే అంగీకరించారని, జనరల్ డిమాండ్‌అయినవేతన పెంపు చేసేంతవరకు సమ్మెను కొనసాగిస్తామని తెలిపారు.

అంగన్వాడీల వేతనాల పెంపుకి ఆర్థిక పరిస్థితి బాలేదని చెప్తున్న జగన్ ప్రభుత్వానికి ఎమ్మెల్యే, ఎంపీల వేతనాలు లక్షల్లో తీసుకోవడానికి, సజ్జలవంటి33మంది సలహాదారు లకు 3లక్షల చొప్పున వేతనాలు చెల్లించడానికి ఆర్థిక పరిస్థితి ఎలా సహకరించిందని ప్రశ్నించారు. అంగన్వాడీ టీచర్, ఆయమ్మ చాలీచాలని జీతాల నుండి సెంటర్ అద్దెలు, వంటకు గ్యాస్ బండ పెట్టుబడి పెడుతూ ఇంటికి సగం వేతనం కూడా తీసుకువెళ్లలేకపోతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2017 నుండి కేంద్రం విడుదలచేసిన టీఏ బిల్లులు అంగన్వాడీలకు చెల్లించకుండా జగన్ ప్రభుత్వం నిధులను దారి మళ్లించిందని, బకాయిలు చెల్లించకుండా ఇప్పటినుండి అమలు చేస్తామని చెప్పడం అన్యాయమన్నారు. తక్షణం మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మారుస్తూ జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కరెంటు చార్జీలు, నిత్యావసరాల ధరలు, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచిన జగన్, మోడీ ప్రభుత్వాలకు అంగన్వాడీల పెంచడం తెలియదా అని ప్రశ్నించారు. ఎలక్షన్ కోడ్ అమలులోకి వచ్చాక కూడా అవసరమైతే నిరవధిక సమ్మెకు కొనసాగించడానికి అంగన్వాడీలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం నేనే సావిత్రిభాయ్ పూలే అనే పుస్తకాన్ని ఆవిష్కరించి, బాలాచెరువు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. కనీస వేతనం అంగన్వాడీలకు 26 వేలు చెల్లించాలని, నిత్యవసర సరుకుల ధరలు తగ్గించాలని, లబ్ధిదారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, 2017 నుండి పెండింగులో ఉన్న టిఏ బిల్లులను బకాయిలతో సహా చెల్లించాలని, తెలంగాణ కంటే అదనంగా వేతనాలు చెల్లిస్తానన్న జగన్ హామీ అమలు పరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కన్వీనర్ మోర్తా రాజశేఖర్ ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రమణి, ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నిట్ల శ్రీను, రొంగల ఈశ్వరరావు పెన్షనర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సత్తిరాజు 104 ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు త్రిమూర్తులు, శ్రీకాంత్, ఏపీఎంఎస్ఆర్యు రాష్ట్ర కోశాధికారి దుంపల ప్రసాద్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ నక్కెళ్ల శ్రీను, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, సహాయ కార్యదర్శి క్రాంతి కోశాధికారి మలకా రమణ, జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు జీవా, ధనలక్ష్మి, రాజా, నగర అధ్యక్షులు పలివేల వీరబాబు తదితరులు మద్దతుగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎపి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దడాల పద్మ, ఏరుబండి చంద్రావతి, కోసాధికారు రమణమ్మ, జిల్లా నాయకులు నాగమణి, ధనలక్ష్మి, ఎస్తేరు రాణి దాడి బేబి, మేరీ సమాధానం, బుల్లెమ్మ, సునీత, సుజాత, రాజేశ్వరి, వెంకటలక్ష్మి, జ్యోతి, వీరమని, వీరవేణి, నీరజ నాయకత్వం వహించారు.

## పర్లోవపేట జాలరి కుటుంబాలతో ముత్తా శశిధర్ 'మాటామంతీ' కార్యక్రమం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ సిటి జనసేన పార్టీ పి.ఏ.సి. సభ్యులు మరియు కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ పర్లోవపేటలోని జాలరి కుటుంబాలను కలిసి మాటామంతి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. సందర్భంగా ముత్తా శశిధర్ స్థానిక జాలరులతో తనకుటుంబానికున్న అనుబంధాన్ని నెమరువేసుకుని పేరుపేరునా వారిని పలకరించారు. శశిధర్ వారితో మాట్లాడుతూ ప్రస్తుతం వారి పిల్లలు ఏమి చేస్తున్నారు చదువులు ఎంతవరకూ వచ్చాయనీ, కుటుంబ పరిస్థితులపై ఆరాతీసారు. స్థానిక జాలరులు మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా సహాయం లేదనీ, తుఫానులకీ ప్రమాదాలకీ నష్టపోతే సరైన పరిహారం లేదన్నారు. దీనికితోడు కుంభాభిషేకం ప్రాంతంలో తమ వేటని అమ్ముకొనేందుకు రానివ్వడంలేదని వాపోయారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో రకరకాల కారణాలు చూపి లబ్దిదారులుగ నిరాకరిస్తున్నారని ప్రభుత్వం మీద ఆగ్రహాన్ని వ్యక్తం చేసారు. ఇవన్నీ విన్న శశిధర్ మాట్లడుతూ మాయమాటలు చెప్పి మోసపూరిత హామీలు ఇచ్చి అధికారాన్ని పొందాడనీ ఈ జగన్మోహన్ రెడ్డి, అవసరం తీరిపోయింది కాబట్టి మీచావు మీరు చావండి అనేలా ప్రవర్తిస్తు న్నాడనీ దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. లోగడ వేట నిషేధ సమయంలో మత్స్యకారులకి వేటభృతి నిమిత్తమై జాబితాలో జరుగుతున్న అన్యయంపై నాదెండ్ల మనోహర్ గారు, తాను ఫిషరీస్ కార్యాలయం ముట్టడించి ధర్నా చేసి న్యాయం చేయాలని పోరాడామనీ ఇంకా కొంతమందికి న్యాయం జరగలేదనీ ఈ సిగ్గుమాలిన ప్రభుత్వం హయాములో చర్యలు శూన్యమన్నారు. సముద్రంలో చనిపోయిన వారికి పరిహారం సరిగా ఇవ్వరు, వలలు వైగైరా సామగ్రికి సబ్సిడీలు లేవు, డీజిలు సబ్సిడీ సరిపోదు పెంచరు, ఇచ్చేది ఎపుడొస్తాదో తెలియదు ఒక్క మాటలో చెప్పాలంటే దోచుకో దాచుకో తప్ప ఇంకేమీ పట్టని ప్రభుత్వం మనం చూస్తున్నామన్నారు. జనసేన పార్టీ రాష్ట్రంలో ఉన్న మత్స్యకారుల ప్రయోజనాల కోసం రాజోలు సభలో కొన్ని తీర్మానాలు చేసామనీ వాటికోసం కృషిచేస్తామన్నారు. రాబోయే ఎన్నికలలో జనసేన పార్టీ తెలుగుదేశం పార్టీల కూటమిని బలపరిచి గెలిపించి సుపరిపాలన పొందుదామని పిలుపునిచ్చారు.

## సావిత్రి బాయి పూలే సేవలు మరువలేనివి



**అంబాజీపేట,మేజర్‌న్యూస్:**దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రిబాయి పూలే పేరు పొందారని, మహారాష్ట్రలో గొప్ప సామాజిక విప్లవానికి పునాది వేశారని పలువురు సావిత్రిబాయి పూలే సేవలను కొనియాడారు. అంబాజీపేట జడ్పీహైస్కూల్‌లో సావిత్రి బాయి పూలే జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ స్త్రీ, పురుషులు, కులమతాలకు అతీతంగా విద్య నభ్యసించడం సహజమైన హక్కు అని, అందుకే అందరూ చదవాలి, అందరూ సమానంగా బతకాలి అని అనునిత్యం తపించిన సామాజిక విప్లవమూర్తి సావిత్రి బాయి అని, ఆమె చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ముందుగా సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసారు. ఆమె ఆదర్శాలను నేటి సమాజంలోని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని మెరుగైన సమాజ నిర్మాణంలో మనవంతు కృషి చేద్దాం అని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హెూంమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఐజీ అశోక్ కుమార్



**కొవ్వూరు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర హెూం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనితను ఏలూరు రేంజ్ డీఐజీ నుండి ఐజీగా ప్రమోషన్ పొందినజీ.వి.జి.అశోక్‌కుమార్ మర్యాదపూర్వకం గా కలిశారు. బుధవారం హెూంమంత్రి క్యాంపు కార్యాలయంలో హెూంమంత్రిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పదొన్నతి పొందిన అశోక్ కుమార్‌ను హెూంమంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో తూర్పు గోదావరి జిల్లా ఎస్సీ జగదీష్ పాల్గొన్నారు.

## ముక్కామలలో అయోధ్య రాములోరి అక్షింతల పంపిణీ



**పెరవలి, మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం ముక్కామల గ్రామంలో జనవరి మూడో తేదీ బుధవారం అయోధ్య రాముల వారి అక్షింతలు పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ముక్కామల గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు విశ్వహిందూ పరిషత్ సభ్యులు, పెద్దలు, యువకులు, మహిళలు అన్ని కులాలకు చెందిన సంఘాల పెద్దలు అందరూ ఒక్కటిగా నుదుటన రామ నామాన్ని ధరించి రామ నామాన్ని స్మరిస్తూ అయోధ్యలో బాల రాముని పూజా అక్షింతలను కలశములతో ముక్కామల గ్రామం అంతటా ఊరేగింపు కార్యక్రమాని అత్యంత వైభవోపేతముగా నిర్వహించారు.

ముక్కామల గ్రామంలో వీధి వీధిన కలశాలను స్వామివారి ఉత్సవ రథాన్ని ఊరేగించారు రామనామ సంకీర్తనలతో కేరళ డప్పుల విన్యాస ములతో సాంప్రధాయ నృత్యప్రదర్శనలతో ఎంతో వైభవంగా ఈ ఊరేగింపు సాగింది...దారి పొడవునా శ్రీరామ అక్షితలతో కూడిన కలశములకు మహిళలు హారతులు సమర్పిస్తూ అడుగడుగునా శ్రీరాముల వారి దివ్య అక్షింతలు మరియు పంపిణీ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని శ్రీరాములవారి మీద ఉన్న అచెంచల భక్తిని చాటుకున్నారు. ఈ శోబా యాత్రతో ముక్కామల గ్రామానికి పండుగ కళ ముందే వచ్చినట్లు అనిపించిందని గ్రామస్తులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# ఘనంగా సావిత్రీబాయి పూలే 193వ జయంతి



రామచంద్రపురం, మేజర్ న్యూస్ : నిమ్నవర్గాల అభ్యున్నతి కోసం అలుపెరగని పోరాటం చేసి మహిళా విద్యాభివృద్ధికి ఎనలేని కృషిచేసిన సామాజిక కార్యకర్త, రచయిత్రి సావిత్రీబాయి పూలే అని నియోజకవర్గం మైనార్టీ బీసీ సంఘం నాయకుడు యాట్ల నాగేశ్వరరావు అన్నారు. సావిత్రీబాయి పూలే 193వ జయంతి సందర్భగా ద్రాక్షారామ మసీద్ సెంటర్ లో ఉన్న పూలే దంపతులు విగ్రహాలు కు సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తదుపరి కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గంలో 24 బీసీ కులాలకు పైగా ఉన్నప్పటికీ 23 బీసీ కులాలకు సామాజిక న్యాయం జరగలేదని, బీసీ అంటే ఒక కులం కాదని, నియోజకవర్గంలో మైనార్టీ బీసీలు ఓటు బ్యాంక్ 50 వేలుకు పైగా ఉందని, కానీ ఎన్నికలు ముందు అందరూ బీసీ లు అని చెప్పి ఎన్నికలు అయిన తర్వాత పార్టీ పదవులుగానీ, కార్పొరేషన్ పదవులుగానీ, నామినేటెడ్ పదవులు అన్నియూ ఒకే ఒక్క బీసీ కులానికి మాత్రం ఇచ్చుకొని మైనార్టీ బీసీ లును ఓటు బ్యాంకు గానే వాడుకొని వదిలేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో తామంతా కలిసికట్టుగా ఉన్నామని, రాబోయే ఎన్నికల్లో ఎన్ని పార్టీలు పోటీ చేసినా కీలక ఓట్లు మావే అని తెలిపారు. రాబోతున్న ఎన్నికల నాటికి తామంతా ఒకే మాట ఒకే బాటగా ఉంటామని, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎవరైతే మా సంఘం యొక్క డిమాండ్లను నెరవేరుస్తామని హామీ ఇస్తారో వారికి మా మద్దతు ఇచ్చేందుకు సంఘం ఆమోదంతో నిర్ణయం తీసుకుంటామని, లేని యెడల మా సంఘంలో ఒక అభ్యర్దిని ఎన్నుకొని రాబోతున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబెట్టి నియోజకవర్గంలో ఉన్న అన్ని సామాజికవర్గాల మద్దతుతో ముందుకు వెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరభద్రరావు, విజయ్ కుమార్, రామకృష్ణ, సుబ్బారావు, అప్పారావు, గంగాధర్, రత్నరాజు, శ్రీనివాస్, సత్తిబాబు, బద్రీనాథ్, శ్రీనివాస్, శంకరం, భీమ శంకర, సత్య ప్రకాష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## జెఎన్టీయుకెలో ఘనంగా సావిత్రీబాయి పూలే 193వ జయంతి వేడుకలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జెఎన్‌టియుకె ప్రాంగణంలో బుధవారం విసి కాన్ఫరెన్స్ హాలు నందు ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్ & గ్రీవెన్సెస్ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో ప్రముఖ సంఘ సంస్కర్త, భారత ప్రప్రథమ మహిళా ఉపాధ్యాయిని సావిత్రీబాయి పూలే 193వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు హాజరు కాగా గౌరవ అతిథిగా రిజిస్ట్రార్ ప్రొ.ఎల్.సుమలత విచ్చేశారు. జెఎన్‌టియుకె ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్ & గ్రీవెన్సెస్ డైరెక్టర్ ప్రొ.ఎం.స్వరూపారాణి కార్యక్రమానికి అధ్యక్షత వహించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ.జి.వి.ఆర్.ప్రసాదరాజు మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా పాఠశాలను నెలకొల్పి స్త్రీ విద్యకై పాటుపడిన సావిత్రిబాయి పూలే మహిళలు అందరికీ మార్గదర్శకురాలిగా నిలిచారన్నారు. మహిళల విద్యాభివృద్ధి కోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్యమూర్తి, సమాజంలో రుగ్మతలు రూపుమాపడానికి విశేష కృషి చేసిన సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని పేర్కొన్నారు. ఎన్నో సవాళ్లను, అవాంతరాలను ఎదుర్కొని తాను అనుకున్న లక్ష్యానికి చేరుకున్న సావిత్రిబాయి పూలే నుంచి నేటి తరం మహిళలు ఎన్నో ఆదర్శమైన పాఠాలను నేర్చుకోవాలన్నారు. మహిళా సాధికారత కొరకు ప్రతీ ఒక్కరు తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు, విభాగాధిపతులు, మహిళా అధ్యాపకులు, టీచింగ్ & నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక విప్లవ మాతృమూర్తి సావిత్రిబాయి పూలే

– బార్ అసోసియేషన్ అధ్యక్షులు పిల్లి మురళీమోహన్



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** సావిత్రిబాయి పూలే 193వ జన్మదిన కార్యక్రమము రామచంద్రపురం బార్ అసోషియేషన్ అధ్యక్షులు పిల్లి మురళీమోహన్ వెంకటరమణ అధ్యక్షతన ఘనంగా జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కట్టా సూర్యనారాయణ విచ్చేసారు. ఈ సందర్బంగా పిల్లి మురళీ మోహన్ వెంకటరమణ మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా సంఘ సంస్కారిణి సావిత్రిబాయ్ పూలే సమాజంలోని కులతత్వం, పురుషాధిక్యత ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా సావిత్రిబాయి కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు, కానీ సావిత్రిబాయి ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి, స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు శ్రమించిన నాయకి, గొప్ప రచయిత్రి. మంచి వక్త, కులం, పితృస్వామ్యంపై కలం యుద్ధం నడిపిన కవయిత్రి.. అందరూ చదవాలి అందరూ సమానంగా బ్రతకాలి అని అనునిత్యం తపించిన సామాజిక విప్లవ మాతృమూర్తి సావిత్రిబాయి అన్నారు. ఆమె సామాజిక విప్లవ మాతృమూర్తి అని, ఎన్నో అవరోధాలను అధిగమిస్తూ గొప్ప సృజనశీలిగా స్ఫూర్తిదాయినిగా ఎదిగిన నాయకురాలు అని, 19వ శతాబ్దంలో ఆమె సాగించిన కృషి ముందు కులం, వర్గం, లింగవివక్ష వంటి శక్తులన్నీ తలవంచక తప్పలేదన్నారు. విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ అనేక ఉద్యమాలు నడిపారని, వితంతువులకు వివాహాలు నిర్వహించారన్నారు. 1831 జనవరి 3న మహారాష్ట్రలోని సతారా జిల్లా నమ్‌గాంవ్‌లో సావిత్రిబాయి జన్మించింది. తొమ్మిదేండ్ల వయస్సున జ్యోతిరావుపూలేను వివాహమాడింది. నిరక్షరాస్యురాలిగా ఉన్న సావిత్రిబాయికి భర్త జ్యోతిరావు పూలే మొదటి గురువు. విద్యాజ్ఞానం నేర్పి సామాజికోపాధ్యాయురాలిగా తీర్చిదిద్దారు. 1847 నాటికి భర్తతో కలిసి శూద్రకులాల బాలికల కోసం పూనేలో మొదటి పాఠశాల ప్రారంభించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాంద్ర బుల్లి అబ్బులు, టేకుమూడి సత్యనారాయణ, న్యాయవాది ఎం.వి.సుబ్బారావు, కాజా జగన్నాధం, ముంగండ భాస్కరరావు, మురమళ్ళ వెంకటరావు, పిల్లి గణపతి, పంపన దుర్గా పవన్ కుమార్, యు.మాలయ్య, ఎం.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా 193వ సావిత్రి బాయి పూలే జయంతి



చింతూరు, మేజర్ న్యూస్ :స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చరిత్ర విభాగం ఆధ్వర్యంలో 193వ సావిత్రి బాయి పూలే జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. రత్న మణిక్యం, కళాశాల సిబ్బంది తొలుత సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా నియమింపబడిన వ్యక్తి సావిత్రి బాయి పూలే అన్నారు. ఈరోజు మహిళలు అందరు కళాశాలలో విద్యను అభ్యసిస్తున్నారు అంటే దానికి ప్రధాన కారణం సావిత్రి బాయి పూలే అని, ఆమె నిరాక్షరాస్యులు అయినా తన భర్త సహకారంతో, తన భర్తే గురువుగా ఉండి విద్యావంతులు అవ్వడం జరిగిందన్నారు. ఆర్థిక శాస్త్ర విభాగధిపతి జి.వెంకట్రావు మాట్లాడుతూ ఆమె అభ్యసించినటువంటి విద్య ద్వారా పొందిన జ్ఞానం తనకే పరిమితం కాకుండా సమాజంలో ఉన్న స్త్రీలకు, అట్టడుగు వర్గాలవారికి అందించాలని సంకల్పంతో అనేక పాఠశాలను ఏర్పాటు చేసిందన్నారు. చరిత్ర విభాగదిపతి పి. ఏడుకొండలు మాట్లాడుతూ సమాజంలో ఒక స్త్రీ చేత అట్టడుగువర్గాల ప్రజలకు పూలే ద్వారా విద్య మరియు సమాజానికి చైతన్యం కల్పించినటువంటి మహానుభావురాలు యొక్క జీవితం పురస్కరించుకొని మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎస్. అప్పనమ్మ, జి. భారతి, సి.హెచ్. రాజబాబు, ఆర్. మౌనిక, జి. సాయికుమార్ తదితర అధ్యాపకులు మరియు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## నేషనల్ హైవేలో గృహాలు కోల్పోయిన వారికి నష్టపరిహారం అందించాలి

– జిల్లా కలెక్టరుకు వినతి పత్రం అందించిన ప్రజా ప్రతినిధులు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని చెరువుకొమ్ముపాలెం నుండి శరభవరం వరకు నిర్మిస్తున్న జాతీయ రహదారి విస్తరణ పనుల్లో రోడ్డుకు ఇరువైపులా నివాస గృహాల కోల్పోయిన బాధితులకు ఇప్పటివరకు నష్టపరిహారం అందలేదని త్వరితగతిన నష్టపరిహారం అందేలా చర్యలు చేపట్టాలని అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌కు మండల పిఎసిఎస్ అధ్యక్షులు సింగిరెడ్డి రామకృష్ణ, మండల సర్పంచ్ల అధ్యక్షులు కొంగర మురళీకృష్ణ,కో ఆప్షన్ సభ్యులు అడపా కామేష్ వినతి పత్రం అందజేశారు. అరకు ఎంపీ గొట్టేటి మాధవిని కలిసారు. జడ్డంగి.. చిన్నయ్య పాలెం మీదుగా సింగంపల్లి రహదారి అత్య వసరమని సర్పంచ్ మురళీ కృష్ణ కలెక్టర్ కు వివరించారు. సబ్ కలెక్టర్ తో చర్చించి 10 రోజుల్లో రహదారికి అనుమతులు వచ్చేలా చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారని మురళీకృష్ణ స్థానిక విలేకరులకు వివరించారు. ఈకార్యక్రమంలో సింగిరెడ్డి రామకృష్ణ, కొంగర మురళీకృష్ణ, అడపా కామేశ్వరరావు ఉన్నారు.

## సీయం గ్రీవెన్స్ సెల్ పనితీరు అద్భుతం..

– నేషనల్ హ్యూమన్ రైట్స్ అవార్డు విన్నర్ డా.గాయత్రి



**గోకవరం, మేజర్ న్యూస్ :** టెన్షన్స్ అర్ కామన్, ఎంజాయ్ లైఫ్ విత్ చీర్స్, స్లోగన్ ద్వారా, కొన్ని లక్షల ఫాలోయర్స్ ని కలిగి, ఎన్నో పుస్తకాలకి సహ రచనలు చేసి, మానవ హక్కుల విషయంలో నేషనల్ లెవెల్‌లో ఎన్నో గుర్తింపు అవార్డ్స్ ని పొంది, గృహిణులు కూడా అందగత్తెల పోటీలో పాల్గొవాచ్చునని, నిరూపించి చేసి మిస్ట్రెస్ ఇండియా ఆంధ్రప్రదేశ్ టైటిల్ గ్రహీత డా గాయత్రి అంద రికి సూపరిచితురాలే.. గోకవరం స్థాయిని దేశ రాజధానిలో వినిపించిన, ప్రథమ మహిళ. డా. గాయత్రితో మాట్లాడుతూ.. కొన్ని విషయాలు తన లాయర్స్ సూచనలు ప్రకారం, ఆధారాలతో గ్రీవెన్స్ సెల్‌కి తన భర్తకి గవర్నర్ అవార్డు వచ్చిన తరువాత కంప్లైంట్ చేసానని ఫాలో అప్ చాలా బాగుందని, తీసుకున్న చర్యలు కూడా చాలా అద్భుతం అని, గడచిన ఏ ముఖ్య మంత్రి కూడా గ్రీవెన్స్ సెల్‌కి ఇంత ప్రైయారిటీ ఇవ్వలేదని, చర్యలు తీసుకున్నందుకు కృతజ్ఞతలు తెలియచేసారు. ముఖ్య మంత్రి అప్పోయింట్మెంట్ తీసుకొని, తనకువచ్చిన అవార్డ్స్‌తో కలుస్తానని, ముఖ్యమంత్రి ఆఫీస్‌కి సంబంధించిన అధికారులకి, అప్పోయింట్మెంట్ కోసం అప్లై చేస్తున్నానని, మరొక్క సారి గ్రీవెన్స్ సెల్‌లో ఆధారాలతో ఇచ్చిన కంప్లంట్ విషయంలో తీసుకున్న చర్యల్ని అభినందించారు. అదే రకంగా తను ఏ పార్టీకి చెందిన వ్యక్తిని కాదని, ఏ పార్టీ లో చేరనని, సమాజ సేవ విషయం లో గుర్తింపు పొందిన వ్యక్తులు నుండి నేషనల్ లెవెల్ లో అవార్డ్స్ వచ్చాయని, అందువలన పార్టీస్ యొక్క మేనిఫెస్టో లు స్టడీ చేసి. ఏ పార్టీ అయితే ప్రజలకు ఉపయోగ పడుతుందో, ప్రజలకి తెలియ చేసే భాద్యతను నిర్వహిస్తానని తెలియచేసారు.

## రాజవొమ్మంగిలో అయోధ్య రాముని అక్షింతలు పంపిణీ



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన రాజవొమ్మంగి లో జైశ్రీరామ్ భక్తులు అయోధ్య రాముని అక్షింతలు, అయోధ్య రామ మందిర చిత్రపటాన్ని ఇంటింటికి తిరిగి అందజేశారు. స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ సమీప ప్రాంతంలో, సాయిబాబా గుడి ప్రాంతంలో, కమ్మరిపేట, గాంధీ సెంటర్ ప్రాంతాలలో ప్రతి ఇంటికి వెళ్లి భక్తులు అయోధ్య రాముని అక్షింతలు అందజేశారు. ఈ అక్షింతలను పూజ మందిరంలో భద్రపరుచుకుని ప్రతిరోజు శ్రీరామ రామ రామేతి, రమే రామమనోరమే అనుకుంటూ శ్రీరాముని ప్రార్థించు కోవాలన్నారు. జనవరి 22తరువాత అక్షింతలను అవసరం నిమిత్తం ఉపయోగించి కోవాలన్నిశ్రీ రామ భక్తులు బి వి ఎస్ ఎన్ గుప్తా తెలిపారు. ఉమాదేవి, బాబురావు, మహిళా భక్తులు ఉన్నారు.

## బాలికల గురుకుల పాఠశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన రాజవొమ్మంగి గిరిజన గురుకుల బాలికల పాఠశాల నందు దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని బుధవారం నాడు పాఠశాలలో ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలి తగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు. దళిత బహుజన స్త్రీ జనోద్ధరణకు మహిళా విద్యకు తన జీవితాన్ని అంకితం చేసిన త్యాగమూర్తి,మహిళా అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన మహోన్నత వ్యక్తి సావిత్రిబాయి పూలే సేవలు మరువలేనివని ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం ఆమె సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి అరుణ క్రాంతి, వసంత, రాణి, పాపాయమ్మ, లోవ కుమారీలు, రమణ, శివరామ లక్ష్మి, సింహాచలం, రాజీవ్ బాబు, వీరబాబు, సత్తిబాబు, రవి కిరణ్ తదితర ఉపాధ్యాయ సిబ్బంది ఉన్నారు.

# పిఠాపురం జనసేనలో జోష్ పెంచిన తంగెళ్ళ...



**– నియోజకవర్గంలో నానాటికి బలహీన పడుతున్న టీడీపీ**
**– ఇంచార్జి మార్పుతో నూతన ఉత్సాహంలో వైస్సార్సీపీ**
**– జనసేన, వైస్సార్సీపీల జరగనున్న ప్రధాన పోటీ**

**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** రానున్న ఎన్నికల నేపథ్యంలో ప్రధాన పార్టీలు ఇప్పటినుండే తమ వ్యూహాలకు పదును పెడుతున్నాయి. జనసేన తమకు బలంగా వున్న నియోజవర్గాలపై దృష్టిసారించిన నేపథ్యంలో పిఠాపురం నియోజకవర్గ జనసేన ఇంచార్జిగా... పవన్ కు అత్యంత సన్నిహితుడైన తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ ను నియోజకవర్గ ఇంచార్జిగా నియమించినప్పటి నుండి పిఠాపురం జనసేనలో జోష్ పెరిగిందని చెప్పవచ్చు. రానున్న ఎన్నికలకు నూతన సంవత్సర వేడుకలు ఒక బల ప్రదర్శనగా నిలిచాయాన్న టాక్ బలంగా వినిపిస్తుంది. మొన్నటి వరకు నియోజకవర్గంలో జనసేన పార్టీ బలహీనంగా కనిపించేది. జనసేన నాయకులు సైతం ఎవరికి వారే అన్న చందంగా కనిపించడంతో జన సైనికులు సైతం అయోమయానికి గురయ్యేవారు. పిఠాపురంలో కాపు సామాజికవర్గం అధికంగా ఉండటంతో టీడీపీ, జనసేన పొత్తులో భాగంగా వచ్చే సీట్లలో పిఠాపురం ముందు వరుసలో ఉంటుందనడంలో సందేహం లేదు. పొత్తు బాగస్వామి అయిన తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వర్మ ఆ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కాకపోవడంతో... గ్రామ స్థాయి నుండి నాయకులు, కార్యకర్తలు జనసేన తంగెళ్ళ వద్దకు క్యూ కడుతున్నారు. కొంతమంది నాయకులు కాస్త దూరం జరిగినా జనసైనికులు మాత్రం పవన్ కు జై కొడుతున్నారు. గతం కంటే ఇప్పుడు జనసేన కాస్త బలపడిందని, వచ్చే ఎన్నికల్లో విజయం తమదేనని జన సైనికులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. పిఠాపురం సీటు కాపులకే ఇవ్వాలన్న బలమైన డిమాండ్ మరియు జనసేన, టీడీపీల పొత్తు నేపథ్యంలో... తమ నాయకుడికి సీటు దక్కే అవకాశాలు లేకపోవడంతో... కన్నీటి సెంటిమెంట్ మరలా కలిసివ స్తుందా అంటూ..తలలు పట్టు కుంటున్నారు. ఒక విధంగా చెప్పాల ంటే.. పిఠాపురంలో టీడీపీ ఉందా అంటే ఉంది కానీ అంతగా లేదు అన్నఅభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఇప్పటికే కింది స్థాయి నాయ కులు, కార్యకర్తలు టీడీపీని వదిలిపెట్టిజనసేన, వైస్సార్సీపీలలో చేరిపోయారు. మాజీ ఎమ్మెల్యే వర్మకు సీటు రాకుంటే... జనసేనకు పనిచేయకుండా...పొత్తు ధర్మాన్ని వీడి స్వతంత్రంగా పోటీలో ఉంటా రన్న టాక్ వినిపిస్తుంది. అదే జరిగితే వర్మ మూడవ స్థానానికి పరిమితం కాక తప్పదన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. రానున్న ఎన్నికల్లో వైస్సార్సీపీ, జనసేన మధ్య పోరు నువ్వా నేనా అన్న రీతిలో జరిగే అవకా శం ఉంది. ప్రస్తుతం వైస్సార్సీపీ నియోజకవర్గ ఇంచార్జిగా కాకినా డఎం పీవంగా గీతను నియమించడంతో..ప్రస్తుత ఎమ్మెల్యే పెండెం దొరబాబు పార్టీలోనే ఉంటూ.. పార్టీ విజయానికి సహకరిస్తారని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి.వచ్చే ఎన్నికలు జనసేన,వైసీపీ పోటీ మరింత ఆసక్తికరంగా నువ్వానేనాఅన్న రీతిలో పోటీ పడేమెండుగా కనిపిస్తున్నాయి.

## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మహిళలు అన్ని రంగాలలో రాణించాలని జనసేన పార్టీ పెద్దాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి తుమ్మల రామస్వామి బాబు పేర్కొన్నారు. బుధవారం పెద్దాపురంలో పద్మనాభ కాలనీలో గల స్థానిక గవర్నమెంట్ గరల్స్ హైస్కూల్‌లో రాష్ట్రీయ నారీ సమాజ ఆధ్వర్యంలో ప్రముఖ సంఘ సంస్కర్త మరియు తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ నారీ సమాజ్ ఉపాధ్యక్షులు పెంకే వెంకట లక్ష్మీ, కాపు సంక్షేమ సేన అధ్యక్షురాలు కరణం కళావతి, మానవ హక్కుల సమన్వయకర్త చొడిశెట్టి ఇందిరా ప్రియదర్శిని, బిసి సంఘం అధ్యక్షురాలు త్రిపురగిరి చంద్రముఖి, రాష్ట్రీయ నారీ సమాజ్ ట్రెజరర్ రాయుడు శ్రీదేవి, రాష్ట్రీయ నారీ సమాజ్ మెంబర్ మంగ తాయారు, సభ్యులు,నాగమణి, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## శారదా మాత 171వ జయంతి వేడుకలు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట మండలం పెదబ్రహ్మ గ్రామంలో శ్రీ శారదా రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో జగజ్జనని మాతృశ్రీ శారదా మాత 171వ జయంతి కార్యక్రమాలు బుధవారం ఘనంగా జరిగాయి. జయంతి సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. సమితి అధ్యక్షుడు తోటకూర గంగాధర్, కార్యదర్శి వింజమూరి విశ్వనాథ్ ల ఆధ్వర్యంలో ఉదయం 5:15 గంటలకు "సుప్రభాత హారతి" 8:30 గంటలకు అష్టోత్తర శతనామ పూజ, 10:00 గంటలకు మాతృశ్రీ శారదా మాత జీవిత చరిత్ర విశేషాలు, పఠనం నిర్వహించారు. అనంతరం 10:30 గంటలకు శ్రీ లక్ష్మి కల్యాణి ఎంటర్ ప్రైజెస్ యజమాని చందువోలు వీరవెంకట సత్యనారాయణ(సత్తి పండు గారు)వారి కుటుంబ సభ్యుల సౌజన్యం తో పేదలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో సమితి సభ్యులు నువ్వుల బాబ్జీ, మండవిల్లి వెంకట్రావు, ఆచంట సత్యనారాయణ, తోటకూర సత్తిబాబు, తోటకూర సూర్య ప్రభాకరరావు, మహిళలు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట



**ఎటపాక, మేజర్ న్యూస్ :** వైసీపీ ప్రభుత్వంలో మహిళలకు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పెద్దపీట వేశారని గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం పురుషోత్తపట్నం గ్రామంలో బుద్ధ ఆదినారాయణ ఆధ్వర్యంలో జరిగిన గ్రామసభలో భాగంగా,బాలల గ్రామసభ, మహిళల గ్రామసభ, మరియు జనరల్ గ్రామ సభ బుధవారం నిర్వహించారు. ఈ గ్రామ సభకు ముఖ్య అతిథిగా గొంగడి వెంకటరామిరెడ్డి పాల్గొన్ని మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం లో మహిళలకు పెద్దపీట వేయడం జరిగిందని, అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని ఆయన అన్నారు.బాలల యొక్క శారీరక మానసిక ఎదుగుదలకు అవసరమైన పోషకాహారం,మరియు విద్యాపరంగా పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించడానికి,ప్రభుత్వం అమలు చేస్తున్న వాటిని గురించి ఆయన తెలిపారు.ఈ సందర్భంగా పురుషోత్తపట్నం గ్రామపంచాయతీ సర్పంచ్ బుద్ధ ఆదినారాయణ మాట్లాడుతూ,ఈ ప్రభుత్వంలో పిల్లలకు,మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న అన్ని పథకాల ద్వారా ఎంతో మేలు జరిగినట్లు అంకెల రూపంలో ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దామెర్లరేవతి పాల్గొని మాట్లాడుతూ,జగనన్న ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందని,ఆడవారికి కూడా 50% పదవులు కట్టబెట్టారని ఆమె తెలిపారు.అనంతరం జరిగిన జనరల్ గ్రామసభలో, జమ ఖర్చుల గురించి సెక్రటరీ తెలిపారు.అనంతరం ప్రజలు వారి యొక్క సమస్యలను గ్రామ సభకి తెలియపరిచినారు.ఈ కార్యక్రమంలో గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి,సర్పంచ్‌బుద్ధఆదినారాయణ, సెక్రటరీలు,వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు,సచివాలయ సిబ్బంది,డ్వాక్రా మహిళలు,డ్వాక్రా లీడర్లు,సచివాలయ సిబ్బంది,అన్ని శాఖల అధికారులు,గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## అయోధ్య శ్రీరామ స్పర్శ యజ్ఞం అక్షింతలు ఊరేగింపు

**– పాల్గొన్న భక్తులు**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :**పెద్దాపురం మండలం, బి.తాటిపర్తి గ్రామంలో భక్తిశ్రద్ధలతో ఈ నెల 22వ తేదిన అయోధ్య శ్రీరామమందిరం ప్రతిష్ఠ సందర్భంగా అక్కడ నుంచి తీసుకువచ్చిన స్పర్శ యజ్ఞం అక్షింతలు కోదండరామ బాల భక్త భజన మండలి, కనకదుర్గమ్మ భజన మండలి సభ్యుల ఆధ్వర్యంలో పల్లకిలో ఉంచి, ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపు గ్రామంలోని పలు వీధులు గుండా కొనసాగింది. ఈ కార్యక్రమంలో పులిమేరు సొసైటి అధ్యక్షులు గోపు నారాయణమూర్తి, ఎంపిటిసి గోపు వరలక్ష్మీ, గోపు సూరిబాబు, గోపు వల్లయ్య, బర్రే గనిరాజు, కొమ్మిరెడ్డి చంటిబాబు, గోపు సత్తిబాబు, కొమ్మిరెడ్డి రాంబాబు, సమ్మిటి రాజుబాబు, తిరుపతిరావు, గోపు అనంతలక్ష్మీ, గోపు నాగదేవి, గోపు కనక మహాలక్ష్మీ, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## సంస్కృతి, సంప్రదాయాలు పరిరక్షించుకోవలసిన బాధ్యత అందరిది



**అనపర్తి,మేజర్‌న్యూస్ :** ప్రస్తుత ఆధునిక యుగాన్ని పట్టిపీడిస్తున్న విష సంస్కృతి వింత పోకడలతో కనుమరుగవుతున్న భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత సమాజంలో అందరిపైనా ఉందని శ్రీ శృంగేరి శారద పీఠ ఆస్థాన పౌరాణికులు డా. బాదంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి (హైదరాబాద్) అన్నారు.25 ఏళ్ల నుంచి ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా ఆరాధనోత్సవాలు నిర్విరామంగా జరిపించడం గర్వించదగ్గ విషయమని శ్రీ శారద సంగీత కళా సమితి వారిని అభినందించారు. శ్రీ త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు రెండో రోజు కార్యక్రమంలో భాగంగా కీర్తి శేషులు మారెళ్ళ పురుషోత్తమశర్మ శ్రీమతి మహాలక్ష్మి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు మారెళ్ళ గంగరాజు శర్మ సౌజన్యంతో ఏర్పాటు చేసిన శ్రీరామ వైభవం పై సంతోష్ కుమార్ శాస్త్రి ఆధ్యాత్మిక ప్రవచనం ఆహుతులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సత్తి జనార్ధన్ రెడ్డి ప్రముఖ నేత్ర వైద్యులు టి సత్యనారాయణ రెడ్డి తమలంపూడి చిన ఆదిరెడ్డి నల్లమిల్లి మురళీ మోహన బాలకృష్ణారెడ్డి కొవ్వూరి సత్యనారాయణరెడ్డి (సక్కు) కొవ్వూరి రఘునాథరెడ్డి మారేళ్ల కృష్ణ ఫణీంద్ర నల్లమిల్లి వెంకట మునేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానంతరం కీర్తిశేషులు జి శ్రీనివాసరావు జ్ఞాపకార్థం వారి సతీమణి లక్ష్మీదేవి రామచంద్రపురం వారిచే వాడపల్లి వెంకటేశ్వర స్వామి ప్రసాదం పంపిణీ చేశారు.

## సారా బట్టీలపై సెబ్ పోలీసుల దాడులు



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పెద్దాపురం సెబ్ (స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో) సిఐ కె.వి.స్వామి ఆధ్వర్యంలో బుధవారం పెద్దాపురం ఎస్ఇబి స్టేషన్ పరిధిలో గల వాలుతిమ్మాపురం గ్రామంలో సారా స్థావరాలపై పెద్దాపురం ఎస్ఇబి సిఐ స్వామి తన సిబ్బందితో కలిసి దాడి చేసి 5 లీ. నాటుసారాయితో ఒక మహిళను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఇబి సిఐ కె.వి.స్వామి తెలిపారు. దీనిలో భాగంగా పెద్దాపురం స్టేషన్ పరిధిలో పలు కేసులలో ఉండి తప్పించుకు తిరుగుతున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సెబ్ సిఐ కె.వి.స్వామి తెలిపారు. గండేపల్లి మండలం తహశీల్దార్ ఎదుట సారా కేసులలో 8 మందిని బైండోవర్ చేయడం జరిగిందని తెలిపారు. జగ్గంపేట మండలం, గొల్లలగుంట గ్రామంలో సారా కేసులో బ్రీచ్ అయిన వ్యక్తి నుండి రూ.10వేలు జరిమానా కట్టించడం జరిగిందని సిఐ స్వామి తెలిపారు. అంతేగాకుండా ఎవరైనా నాటు సారా అమ్మినా, తయారుచేసినా, రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ దాడులలో ఎస్సై వై.నాగేంద్రకృష్ణ, సెబ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతికి కాళ్లు దూస్తున్న పందెం కోళ్లు

**– స్కిల్ గేమ్స్, గుండాటలకు సిద్ధమవుతున్న పందెం రాయుళ్లు**



**అనపర్తి, మేజర్ న్యూస్ :** సంక్రాంతి వచ్చిందంటే ప్రతి ఇంట కొత్త అల్లుళ్ళ సందడులు, పిండి వంటల పరవళ్ళు, రంగోలి అందాలతో సందడిగా, సంతోషంగా అందరూ కలిసిమెలిసి జరుపుకుంటారు. సంక్రాంతికి కోడిపందాలకు, అసాంఘిక ఆటపాటలకు అనుమతి లేదని పోలీసులు ముందుగానే హెచ్చరిస్తారు. కానీ సంక్రాంతి మూడు రోజులు కత్తి కట్టిన కోడి పందాలు, స్కిల్ గేమ్స్, గుండాట వంటి నిషేధిత కార్యక్రమాలు యదేచ్ఛగా జరుగుతనడంలో సందేహం లేకపోవచ్చేమో. కొంతమంది ప్రజలు వేల, లక్షలాది రూపాయలు స్కిల్ గేమ్స్,గుండాట, కోడి పందాలు, పేకాట ఆడేందుకు సొమ్ములు సిద్ధం చేసుకుంటున్నారు. ప్రతి సంక్రాంతికి అనపర్తి నియోజకవర్గం, పరిసర ప్రాంతాల్లో కోడి పందాలు, గుండాట, పేకాట శిబిరాలు, స్కిల్ గేమ్స్ (రంగుల ఆట) పెద్ద ఎత్తున జరగడంతో కొట్లాది రూపాయలు చేతులు మారుతున్నాయి. వారం రోజులు ముందుగా ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగినా సహించేది లేదని చట్టపరమైన చర్యలు తీసుకుంటామంటూ పోలీసులు హెచ్చరికలు జారీ చేయడం యధావిధిగా అన్ని ఆటలు, జూదాలు, కోడి పందాలు మామూలు (మామూళ్ళు)గా సాగడం కొన్నేళ్లుగా కొనసాగుతున్న వ్యవహారమే అని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులకు లక్షలాది రూపాయలు ముడుపులు ముట్టడంతో కొంతమంది పై కొన్ని బెట్టీ కేసులు పెట్టి అమాయకులను బలిచేస్తూ చేతులు దులుపుకుంటున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. సంప్రదాయం ముసుగులో కోళ్ళు కాళ్లకు కత్తులు కట్టడం, నెత్తుటి ధారలు ఒలికించడం గిరి గీసి బరులు ఏర్పాటు చేయడంతో కోట్లాది రూపాయలు చేతులు మారుతున్నాయని ఇంత జరుగుతున్నా పోలీసు, ఇతర సంబంధిత అధికారులు తమ సొంత ప్రయోజనం కోసం చూసి చూడనట్లు వ్యవహరిండం సబబు కాదని కోర్టు ఆదేశాలను పాటిస్తూ పోలీసులు అసాంఘిక వ్యవహారాలపై కన్నెర్ర చేయవలసిన బాధ్యత ఉందన్న విషయం మర్చిపోకూడదని నియోజకవర్గ ప్రజలు ముఖ్యంగా మహిళలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఆర్కెస్ట్రా, రికార్డింగ్ డాన్స్ వినోద కార్యక్రమాలపై చర్యలు తీసుకునే అధికారులకు కొట్లాది రూపాయలు చేతులు మారుతున్న అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేకపోతున్నారని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మేలుకొని ఈసారైనా కోళ్ల పందాలు, పేకాట, గుండాట స్కిల్ గేమ్ వంటి వాటి పై కట్టిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## రూ.4.99 లక్షలతో అన్నవరం పంపా రిజ్వరాయర్ గేటు మరమ్మత్తు పనులు పూర్తి

**– ఇరిగేషన్ ఇఇ డి.వి.రామ్‌గోపాల్**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్ ఇలాక్కియ ఆదేశాల మేరకు ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారుల సూచనలతో పెద్దాపురం ఏలేరు ఇరిగేషన్ పరిధిలో గల అన్నవరం పంపా రిజర్వాయర్ గేట్లు మరమ్మత్తు పనులు జిల్లా మినరల్ ఫండ్ (డిఎంఎఫ్) రూ.4లక్షల 99వేలతో నిర్వహించడం జరిగినట్లు పెద్దాపురం ఏలేరు ఇరిగేషన్ ఇఇ డి.వి.రామ్‌గోపాల్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంపా రిజర్వాయరుకి కొత్త గేట్లు తదితర అభివృద్ధి పనులకు రూ.3.36 కోట్లు అంచనాలతో ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందని, మొత్తం 5 గేట్లను మార్చడానికి ప్రతిపాదన చేయడం జరిగిందని, కొత్త జనరేటర్, విద్యుత్ పనులు, అత్యవసర సమయాలలో కనీసం 5 కి.మీ. వినిపించేలా సైరన్, గేట్లు పైకి, క్రిందకి దింపేందుకు విద్యుత్ ప్యానల్ (బటన్ సిస్టమ్) రిజర్వాయర్ గేట్లు పటిష్ఠపరచడం, నీటి ప్రవాహానికి అడ్డంకి లేకుండా కాలువ లను సరిచేయడం వంటి వాటిపై ప్రతిపాదనలు చేసి ప్రభు త్వానికి, ఉన్నతాధికారులు పంపించడం జరిగినట్లు ఇఇ రామ్‌గోపాల్ తెలిపారు. ఏలేరు కాలువ నుండి 600 క్యూసెక్కుల నీటిని ప్రస్తుత సీజన్‌లో విడుదల చేయడం జరిగిందని, కావున ఏలేరు పరివాహక ప్రాంతాలలోని రైతులు నీటిని పొదుపుగా వాడుకుని పంటలకు సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు.

## ఎంకామ్‌కు నివాళులర్పించిన ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు, ఎమ్మెల్సీ రవీంద్రనాథ్



**పెరవలి, మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం ఉనకరమల్లి గ్రామ వాస్తవ్యులు, రైతు నాయకులు పోలిరెడి నాగసత్య వెంకట రామారావు (ఎం కామ్) ఇటీవలే స్వర్గస్తులైన సంగతి తెలిసిందే. డిసెంబర్ మూడో తేదీ బుధవారం స్వర్గీయ యంకామ్ గారి దశదినకర్మ కార్యక్రమానికి నిడదవోలు శాసనసభ్యులు జి శ్రీనివాస్ నాయుడు ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు వంక రవీంద్రనాథ్ లు ఉనకరమల్లి గ్రామంలో ఎంకామ్ ఇంటికి వెళ్లి వారి చిత్రపఠనికి నివాళులు అర్పించారు. తరువాత వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా నిడదవోలు ఎమ్మెల్యే.జి.శ్రీనివాస్ నాయుడు మాట్లాడుతూ ఉన్నత విద్యావంతుడిని కోల్పోయామని ఆయన ఆత్మకు శాంతి కలగాలని అన్నారు శాసనమండలి సభ్యులు వంక రవీంద్రనాథ్ మాట్లాడుతూ తన తోడల్లుడు అయిన ఎంకాం తనకు మంచి స్నేహితుడని ఉన్నత విద్యావంతుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నిడదవోలు మున్సిపల్ చైర్ పర్సన్ భూపతి ఆదినారాయణ, ఉనకరమిల్లి గ్రామ సర్పంచ్ పోలిరెడ్డి శివరామకృష్ణ, భీమవరం శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ కుమారుడు గ్రంధి రవితేజ తాడేపల్లిగూడెం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఈతకోట తాతాజీ, రంకిరెడ్డి పెద్దకాపు,రంకిరెడ్డి పట్టాభి, రంకిరెడ్డి వీరన్న, వంటెద్దు సురేంద్ర రాజా, ఆకేటి సత్యం, మాదిరెడ్డి బాబుజిరావు, ఒంటెద్దు గోవిందరాజులు, ఒంటెద్దు ఈశ్వర ప్రసాద్, సింగంశెట్టి వీర వెంకటసూర్యనారాయణ వేదనిధి బ్యాంక్ చైర్మన్ గడుగొయ్యల వివేకానంద స్వామి వంక రఘువీర్ సింహాద్రి వికాస్ బంధుమిత్రులు వై.యస్. ఆర్.సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగనన్న హామీ గంటలో పరిష్కారం

**– తొమ్మిది మంది అర్జిదారులకు తొమ్మిది లక్షల రూపాయల చెక్కుల పంపిణీ**
**– కలెక్టర్ చేతుల మీదుగా చెక్కులు అందుచేత**





**కాకినాడ,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బుధవారం కాకినాడ జిల్లా కాకినాడ పర్యటన సందర్భంగా పలువురులతో సమస్యలను వినడంతో పాటు తక్షణం వారిని ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లాను ఆదేశించారు.బుధవారం కాకినాడ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 9 మంది అర్జిదారులకు లక్ష రూపాయలు చొప్పున చెక్కులను జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముఖ్యమంత్రి ఇచ్చిన ఆదేశాల వివరాలు తెలియ చేస్తూ, ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుని, వారికి ప్రభుత్వం తరపున అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఆమేరకు సిఎం ను కలిసిన 9 మందికి ఒక్కొక్కరికి లక్ష చొప్పున రూ.9 లక్షల ను అందచెయ్యడం జరిగిందన్నారు.

**చెక్కులు అందుకున్న వారి వివరాలు..** మాస్టర్ జి.జయసాయి వెంకట కిరణ్ (7 సం.) తండ్రి శ్రీనివాస్, గ్రామం సర్పవరం, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ జిల్లా, కిడ్నీ వ్యాధి చికిత్స కొరకు; కోట సత్య వెంకట సాయి జశ్విక్, 20 నెలల బాలుడు, తండ్రి నాగార్జున, వేములవాడ గ్రామం, కరప మండలం, కాకినాడ జిల్లా.. వైద్య ఖర్చుల నిమిత్తం; జి సుష్మ శ్రీ , రెండు సంవత్సరాల బాలిక, కందరాడ గ్రామం, పిఠాపురం మండలం, కాకినాడ జిల్లా,.. వైద్య ఖర్చుల నిమిత్తం; పత్తికాయల డేవిడ్ రోషన్, (17 సం.) తండ్రి పి. శ్రీనివాస్, గాంధీనగర్, కాకినాడ అర్బన్, కాకినాడ జిల్లా వైద్య సహాయం నిమిత్తం; దూడ రవికుమార్, (22 సం.) తండ్రి చిట్టిబాబు కొనపాపపేట యు.కొత్తపల్లి మండల్, కాకినాడ జిల్లా..వైద్యసేవల నిమిత్తం; గనిశెట్టి రూపాలక్ష్మి రెండు సంవత్సరాలు బాలిక, కోలంక గ్రామం, పిఠాపురం మండలం, కాకినాడ జిల్లా ...వైద్య సహాయం నిమిత్తం.; మర్రిపూడి విశ్వేశ్వరరావు, (41 సం.) తండ్రి కృష్ణారావు, కాకినాడ, కాకినాడ జిల్లా వైద్య సహాయం నిమిత్తం; పటేలా కుష్మిత కుమారి మూడు సంవత్సరాల బాలిక, కులదీప్ కుమార్ కాకినాడ, కాకినాడ జిల్లా. వైద్య సహాయం నిమిత్తం; గనిశెట్టి కనకమహాలక్ష్మి, 11 సంవత్సరాల బాలిక ,కరప గ్రామం కరప మండలం, కాకినాడ జిల్లా.. ఆర్థిక సహాయం నిమిత్తం సహాయం.

## రాజశేఖరరెడ్డి విగ్రహానికి వినతి పత్రం ఇచ్చిన మున్సిపల్ కార్మికుల



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని, మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, పర్మినెంట్ చేయాలని, పండుగ సెలవులు, వారంతపు సెలవులు అమలు చేయాలని, ఇంజనీరింగ్ కార్మికులకు రిస్క్, హెల్త్ అలవెన్స్‌లు ఇవ్వాలని, ఎపి మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో భాగంగా స్థానిక మున్సిపల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సమ్మె బుధవారంకు 9వ రోజుకు చేరుకుంది. స్థానిక మున్సిపల్ సెంటర్‌లోని స్వర్గీయ వై.యస్.రాజశేఖరరెడ్డి విగ్రహానికి మున్సిపల్ కార్మికులు వినతిపత్రం అందజేసి, వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సిరపురపు శ్రీనివాస్, శివకోటి అప్పారావు, భూపతి శ్రీను, మడికి కృష్ణ, చాపల అర్జయ్య, ముత్యాల దుర్గ, పెదారి గంగ, వర్రే భవాని, వెంకటలక్ష్మీ, సత్యవతి, వర్రే నాగదేవి, దోణం దేవ వరప్రసాద్, పలివెల అప్పారావు, వర్రే గిరిబాబు, ఈశరపు దుర్గాప్రసాద్, సింగంపల్లి సింహాచలం, మడికి మోహనరావు, దొండపాటి శేషారావు, యాసలపు శ్రీకాంత్, వర్రే రాజేష్, కె.వి.రమణ, బాసిన భద్రరావు, తదితరులు పాల్గొన్నారు.